RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

తెలంగాణలో కొత్త బ్రాండ్ల మందు..!



2లో

రేపు స్కూళ్లు, కాలేజీలకు సెలవు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :164 | ఫిబ్రవరి 24 సోమవారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# కోహ్లీ 100 నాటౌట్..

## పాక్‌పై భారత్ చిరస్మరణీయ విజయం

కోహ్లీ సెంచరీ.. పాక్‌పై భారత్ ఘన విజయం ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.



- ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్
- ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం
- 6 వికెట్ల తేడాతో పాక్ ను ఓడించిన టీమిండియా
- 111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ
- రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్

2లో

ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.



2లో

## విద్యుత్ సంస్థల అప్పులతో రాష్ట్రంలో అంధకారం

కుంభమేళా ముగింపు రోజు, రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు (ఈ నెల 26) ఒకటే రోజు వస్తున్నాయని, శివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను వదిలే కంటే ముందే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలి అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం

- రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందన్న కేటీఆర్
- సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినట్టుందని వ్యాఖ్యలు
- కేంద్రానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మౌనంగానే ఉంటోందని ఆగ్రహం

2లో



# స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

**యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణవిమాన గోపురం ఆవిష్కరణ క్రతువు ఆదివారం వైభవోపేతంగా జరిగింది.**

నల్గొండ,మనసాక్షి:
యాదగిరిగుట్ట,యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణవిమాన గోపురం ఆవిష్కరణ క్రతువు ఆదివారం వైభవోపేతంగా జరిగింది. ఉదయం 11.54 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించి స్వామివారికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం కోసం ఆయన తన సతీమణి గీతతో కలిసి.. ఉదయం 10.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి 11 గంటలకు యాదగిరిగుట్ట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి అతిథిగృహానికి వెళ్లి.. సంప్రదాయ దుస్తులు ధరించిన సీఎం దంపతులు



గుట్టపై ఉన్న యాగశాలకు చేరుకుని సుదర్శన లక్ష్మీనారసింహ యాగంలో పాల్గొన్నారు. అనంతరం నేరుగా స్వర్ణ గోపురం పై అంతస్తు వరకు వెళ్లి మహాకుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజలు పూర్తయ్యాక.. గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.



అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో జరిగిన స్నేహితుడి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. 50.5 అడుగుల ఎత్తు, 10,759 చదరపు అడుగుల వైశాల్యం, 68 కిలోల బంగారం, దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో తీర్చిదిద్దిన ఈ గోపురం దేశంలోనే ఎత్తయిన బంగారు విమాన గోపురంగా రికార్డుకెక్కిందని ఆలయ ఈవో భాస్కర్‌రావు ప్రకటించారు. వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ బండారు శోభారాణి పాల్గొన్నారు.



# కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మాటిచ్చారా..?

**కేసీఆర్ మాట్లాడుతున్న 17 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియోను తత్వం-అసి అనే యూజర్ ఫిబ్రవరి 21న ఎక్స్‌లో పోస్టు చేశారు**

హైదరాబాద్:,**మనసాక్షి:**
తెలంగాణలో దేవాలయాలు, వక్ఫ్ బోర్డుకు చెందిన వేలాది ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయ ని కేసీఆర్ గతంలో అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 77,538 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు చెందినది ప్రభుత్వం గెజిట్ చేసిందని ఓ సందర్భంలో ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వక్ఫ్ బోర్డు భూములను కంపెనీలకు కేటాయిం చారని.. ఈ ఖాళీ భూములను తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తామన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను తప్పుదో వ పట్టించేలా ప్రచారం చేస్తున్నారు.

కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ సీఎంగా ఉన్న సమ యంలో రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక నిర్ణయాలు తీసుకు న్నారు. అలాగే వక్ఫ్ బోర్డు విషయం లోనూ ఆయన హయాంలో కొన్ని కీలక చర్చలు జరిగాయి.

అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ వక్ఫ్ బోర్డ్కు సంబంధించిన ఆస్తుల గురించి మాట్లాడిన సందర్భాలున్నాయి. అయితే కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

'మాటిస్తున్నా.. తెలంగాణలోని ఖాళీ ప్రదేశాలన్నీ వక్ఫ్ బోర్డుకు ఇస్తాం. వక్ఫ్ బోర్డుకు మేజిస్ట్రీరియల్ అధికారాలు ఇవ్వడం కోసం ఓ బిల్లు తీసుకొస్తాం' అని కేసీఆర్ మాట్లాడుతున్న 17 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియోను తత్వం-అసి అనే యూజర్ ఫిబ్రవరి 21న ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఖాళీ భూములను వక్ఫ్ బోర్డుకు ఇస్తామని కేసీఆర్ మాట్లాడిన వీడియో కోసం సజగ్ టీమ్ ఇంటర్నెట్లో వెతికింది. సంబంధిత కీవర్డ్స్‌తో గూగుల్‌లో వెతకగా.. 'వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వనున్న తెలంగాణ' అని అర్థం వచ్చే ఇంగ్లిష్ హెడ్డింగ్‌తో 2017 జనవరి 19న డెక్కన్ క్రానికల్ న్యూస్ వెబ్‌సైట్లో ప్రచురితమైన కథనం కనిపించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాలు ఎంఎన్‌సీలకు కేటాయించి, ఖాళీగా ఉన్న వక్ఫ్ భూములను వక్ఫ్ బోర్డుకు హ్యాండోవర్ చేసుకుంటామని కేసీఆర్ చెప్పినట్లు ఈ కథనంలో పేర్కొన్నారు. సంబంధిత కీవర్డ్స్‌తో యూట్యూబ్‌లో వెతకగా.. 2017 జనవరి 18న ఎన్టీవీ తెలుగు న్యూస్ ఛానెల్‌కు చెందిన యూట్యూబ్ ఛానెల్లో 'ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ గురించి కేసీఆర్ ప్రసంగం' అనే హెడ్డింగ్‌తో పబ్లిష్ చేసిన వీడియో కనిపించింది. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నకు సమాధానం ఇస్తున్నానంటూ కేసీఆర్ మాట్లాడటాన్ని చూడొచ్చు.

'గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన వక్ఫ్ ఖాళీ భూములను తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తాం. ఇందుకోసం ఓ హౌజ్ కమిటీని ఏర్పాటు చేసి.. ఈ ఖాళీ భూములను, ఆక్రమణకు గురైన భూములను కచ్చితంగా వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తాం. ఓ బిల్లును తీసుకొచ్చి వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు ఇస్తాం' అని కేసీఆర్ మాట్లాడారు. 42 నిమిషాల 25 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో.. 22 నిమిషాల తర్వాత కేసీఆర్ ఈ టాపిక్ గురించి మాట్లాడారు. మీడియాలో వచ్చిన కథనాలు, యూట్యూబ్‌లో ఉన్న వీడియోను బట్టి.. కేసీఆర్ మాట్లాడింది వక్ఫ్ బోర్డు ఖాళీ భూముల గురించి అని స్పష్టంగా తెలుస్తోంది.

వక్ఫ్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలాలను గతంలో వివిధ సంస్థలకు కేటాయించారని.. ఈ స్థలాలను తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తామని మాత్రమే కేసీఆర్ చెప్పారు. అంతేకానీ రాష్ట్రంలో ఉన్న ఖాళీ స్థలాల న్నింటినీ వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తామని ఆయన చెప్ప లేదు. కేసీఆర్ మాట్లాడిన దాంట్లో 17 సెకన్ల నిడివి ఉన్న వీడియోను మాత్రమే కట్ చేసి తప్పుదోవ పట్టించేలా వైరల్ చేస్తున్నారని సజగ్ టీమ్ గుర్తించింది.

# అత్యంత సంక్లిష్టంగా లోపలి పరిస్థితులు



హైదరాబాద్:,**మనసాక్షి:** సొరంగంలో చిక్కుకున్న ఎనిమిదిమందిని రక్షించేందుకు చేపట్టిన ప్రయత్నాలు రెండోరోజూ ఫలించలేదు. ఆర్మీ, జాతీయ విపత్తు రక్షణ దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) తదితర బృందాలు విశ్వప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. టీబీఎం యంత్రం సమీపం వరకు వెళ్లి బాధితుల పేర్లు పెట్టి పిలిచినా లాభం లేకపోయింది. మొత్తం బురదమయంగా ఉండటం, టీబీఎం యంత్రం పై భాగం కుంగిపోవడం, దాంతో పాటు ఇతర పరికరాలు అడ్డంగా పడి ఉండటంతో ముందుకెళ్లలేని పరిస్థితి తలెత్తినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్-ఎల్‌బీసీ) సొరంగంలో శనివారం పై కప్పు కూలడంతో లోపల 8 మంది చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. వారిని రక్షించేందుకు భారత సైన్యం, నౌకాదళం సహా వివిధ రక్షక బృందాలు ముమ్మరంగా సహాయచర్యల్లో నిమగ్నమయ్యాయి.

- 4 మీటర్ల మేర బురద, మట్టి, నీళ్లు
- హైకెపాసిటీ మోటార్లతో తొలగింపు చర్యలు
- కుంగిపోయి.. అడ్డుగా పడిన టీబీఎం పరికరాలు
- రంగంలో సైన్యం, నౌకాదళం సహా పలు బృందాలు
- ఘటన స్థలం వద్ద మంత్రి ఉత్తమ్ పర్యవేక్షణ
- సొరంగంలో ఆరు గంటలున్న మంత్రి జూపల్లి

# కోహ్లీ 100 నాటౌట్.... పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం

ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది.దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది. టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది. అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్ 1, కుష్ దిల్ షా 1 వికెట్ తీశారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.

# తెలంగాణలో కొత్త బ్రాండ్ల మందు..!



**హైదరాబాద్**తెలంగాణ మందుబాబులకు అదిరిపోయే వార్త వినిపించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇప్పటికే ఉన్న మద్యం బ్రాండ్లతో పాటు మరిన్ని కొత్త బ్రాండ్లను ఆహ్వానించేందుకు తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు.. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ అవసరమైన చర్యలు కూడా చేపట్టింది. తెలంగాణలో ఇప్పటివరకు లేని విదేశీ బ్రాండ్లతో పాటు దేశీయ బ్రాండ్లు కూడా కొత్త బ్రాండ్ల అమ్మకాలు జరుపుకునేందుకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు.. సరికొత్త విధానాన్ని తీసుకొచ్చింది ప్రభుత్వం.

తెలంగాణలోని మందుబాబులకు రేవంత్ రెడ్డి సర్కార్ కిక్కెక్కించే వార్త వినిపించింది. ఇప్పుడున్న బ్రాండ్లతో పాటు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయన్న శుభవార్త తీసుకొచ్చింది. ఈ మేరకు.. కొత్త లిక్కర్ బ్రాండ్స్‌ను ఆహ్వానించేందుకు అవసరమైన చర్యలను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ చేపట్టింది కూడా. ప్రభుత్వం ఆదేశాల మేరకు.. కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. తెలంగాణలోలేని విదేశీ బ్రాండ్లతో పాటు దేశీయ లిక్కర్ బీర్ కంపెనీలు కూడా తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు.

కొత్త కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో జరుపుతున్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా, మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవన్న నిర్ధారణ పత్రాలను దరఖాస్తులో జతపరచాలని టీజీబీసీఎల్ కోరింది. అయితే.. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇటీవల టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇచ్చింది. పర్మిషన్ ఇచ్చిన కొత్త కంపెనీలపై పలు ఆరోపణలు రావడంతో వాటిని మళ్లీ నిలిపేసింది. ఈ నేపథ్యంలో.. తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల ఆహ్వానానికి కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది.

కొత్త దరఖాస్తులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని టీజీబీసీలకు సర్కార్ ఆదేశించింది. టీజీబీసీఎల్ తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను 10 రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది.



# రేపు స్కూళ్లు, కాలేజీలకు సెలవు

**హైదరాబాద్**సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవా లను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 24న విద్యాసంస్థలకు సెలవు ఇచ్చారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. బదు లుగా ఏప్రిల్ 12న రెండో శనివారం వర్కింగ్ డేగా పరిగణించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఇది నిజంగా విద్యార్థులు ఎగిరిగంతేసే వార్త. ఎందుకుంటే తెలంగాణ ప్రభుత్వం రేపు స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించింది. అయితే ఈ సెలవు తెలంగాణ మొత్తం కాదు. కేవలం ఆదిలా బాద్ జిల్లాలో మాత్రమే. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహి స్తారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 24న ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాసం స్థలకు సెలవు మంజూరు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా ప్రకటన విడుదల చేశారు. రేపటి సెలవుకు బదులుగా ఏప్రిల్ 12న రెండో శనివారం వర్కింగ్ డేగా పరిగణించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా రేపు ఆదిలాబాద్ రాం లీలా మైదానంలో వేడుకల నిర్వహణకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. కాగా, ఈనెల 26న కూడా ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మహా శివరాత్రి పర్వదినం సదర్భంగా సర్కార్ సెలవు మంజూరు చేసింది. ఈనెల 25న ఒక్కరోజు స్కూళుకు వెళితే.. మళ్లీ 26న సెలవు రానుంది. తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి నడుస్తోంది. మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలతో పాటు నల్గొం డ- ఖమ్మం- వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్థానాల కు ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ప్రభు త్వం ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు మంజూరు చేసింది. 27న ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ ఓటున్న ప్రభుత్వ ఉద్యోగు లు ఓటు వేసేందుకు సెలవు మంజూరు చేసింది.

# విద్యుత్ సంస్థల అప్పులతో రాష్ట్రంలో అంధకారం

ఆదిలాబాద్: కుంభమేళా ముగింపు రోజు, రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు (ఈ నెల 26) ఒకటే రోజు వస్తున్నాయని, శివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను వదిలే కంటే ముందే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలి అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తే చాలు, రాష్ట్రం ఏమైనా పరవాలేదన్నట్లుగా ఉందని ధ్వజమెత్తారు. ఇప్పటికే నాలుగు విద్యుత్తు సంస్థలు రూ.80 వేల కోట్ల అప్పుల్లోకి వెళ్లడంతో రాష్ట్రంలో అంధకారం నెలకొనే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్‌లో పార్టీ శ్రేణులు, పట్టభద్రులతో సమావేశంలో, అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "మిగులు నిధులతో ఉన్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నేతృత్వంలో రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ఆరు గ్యారంటీలు, 420 ఉప గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌తో 14 నెలల్లో ప్రజలకు ఒనగూరింది ఏమీలేదు. ఏ గ్రామంలో అయినా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వకుంటే అక్కడ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయదన్న మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలి. పదేళ్ల మోదీ పాలనపై చర్చకు రావాలని రేవంత్ చేసిన సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. భాజపా బలపర్చిన అభ్యర్థి అంజిరెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు భాజపా సంపూర్ణ మద్దతు ఉంటుందని, దానికోసం పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం: కేటీఆర్



**హైదరాబాద్**కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయాలి



**- జన విజ్ఞాన వేదిక తెలంగాణ డిమాండ్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 , మన సాక్షి :**

ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు మిర్యాలగూడలోని మైనారిటీ గురుకుల కళాశాలలో శనివారం సమాజ అభివృద్ధిలో సైన్స్ యొక్క పాత్ర గురించి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. వారు విద్యార్థులలో ఉన్న భయాలు, మూఢనమ్మకాలను తొలగించుటకు సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసి, మాట్లాడుతూ మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని ఎన్నో యుగాల నుంచి వస్తున్న మార్పులు అన్నిటికీ కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలియజేశారు.

డార్విన్ జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతను తెలుపుతూ - జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఈ విధంగా మానవుని రూపంలో మరియు మిగతా జీవులలో కూడా క్రమేపి పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదని తెలియజేశారు. డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం సైన్స్ ఇచ్చిన ఒక విప్లవం అని తెలిపారు. ప్రతి రంగంలో సైన్స్ యొక్క పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని నల్లగొండ జిల్లా జె వి వి అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

భారత రాజ్యాంగ ప్రకారం మానవత విలువలు పెంపొందించడానికి మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయడమే ఏకైక మార్గమని అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయాలని జేవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జె వి వి జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య , కళాశాల ఇంచార్జ్ నాగకళ్యాణి,కోటేశ్వరి విద్యార్థినిలు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను తొలగించుటకు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది.

# భార్య సంసారానికి రావడం లేదని మనస్తాపంతో భర్త ఉరి..!

**మాడుగుల పల్లి:ఫిబ్రవరి 23బీ మన సాక్షి:**



భార్య సంసారానికి రావడం లేదని మనస్తాపంతో భర్త ఉరి వేసుకున్న సంఘటన మండలం లోని అగమోత్కూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 11:30 మాడుగులపల్లి మండలం ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన నక్క వెంకన్న (35) తండ్రి చంద్రయ్య తన భార్య సరిత సంసారానికి రాకపోవడం మరియు ఆమె తరుపు బంధువులు మృతున్ని బెదిరించడంతో మనస్థాపానికి గురై తన ఇంటి ప్రక్కన ఉన్న బాత్రూం లో ఉరి వేసుకుని చనిపోయినాడనీ. మృతుని తండ్రి నక్క చంద్రయ్య ఫిర్యాదు పై మృతుని భార్య సరిత ఆమె తరపు బంధువులు ఉరిబిండి మల్లయ్య,మన్యం శ్రీను లు తన కొడుకును వేధించడం వలన చనిపోయినాడు అనే ఫిర్యాదు పై వారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు సంతానంగా గలరు.

# మిర్యాలగూడలో ఘోర ప్రమాదం..

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన బస్సు..!

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 మన సాక్షి :**




నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఘోర ప్రమాదం సంభవించింది. ఆదివారం ఉదయం అర్ధంకి నార్కట్ పల్లి బైపాస్ పై చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న పెళ్లి బస్సు ట్రాక్టర్ ను వెనుక నుంచి ఢీకొన్నది. ట్రాక్టర్ పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని మిర్యాలగూడలోని వర్షిత హాస్పిటల్ కు తరలించారు. ప్రమాదం జరిగిన సందర్భంలో బస్సులో 36 మంది ఉన్నారు. ప్రమాదానికి అధిక వేగమే కారణమని తెలుస్తుంది. సంఘటన స్థలాన్ని పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు: జిల్లా వ్యవసాయ అధికారి

పెద్దపల్లి, ధర్మారం, ఫిబ్రవరి,23 :మన సాక్షి,



పెద్దపల్లి జిల్లాలోయూరియా నిల్వలు సరిపడా అందుబాటులోఉన్నాయని రైతులకు తెలియజేయడం జరుగుతోంది. యాసంగి సీజన్లో సాగువిస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తాయారు చేయడం జరిగింది.

ఈ యాసంగి అనగా 01.10.2024 నుండి 23.02.2025 వరకు 33201 ఎం.టిన్ యూరియా మన జిల్లాకు రావడం జరిగింది. సరఫరాకోసం అన్నిమండలాల్లో సమగ్రచర్యలు చేపట్టాం. మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను పి ఏ సి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ ఆర్ ఎస్ కె (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి సి ఎం ఎస్ (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) మరియు ఎఫ్ పి ఓ ఎస్ (రైతు ఉత్పత్తిదారుల సంస్థలు) ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.. జిల్లాలో నిన్నటి అమ్మకాలు పూర్తవగా మండలాల వారీగా జిల్లాలోయూరియా నిల్వలు,మొత్తంగా పెద్దపల్లి జిల్లాలో 2450 ఎం టీ ల యూరియా అందుబాటులో ఉంది.

రైతులు గమనించవలిసింది ఏమనగా యూరియా వాడకం ఎక్కువైతే అగ్గితీగెలు సోకె ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా వాడవలిసిందిగా కోరడమయినది. ప్రతి మండలంలో సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులోఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుంది. ఆర్ ఎస్ సి ఎల్ యూరియా 1000 ఎన్ టి ఎస్ ఈ రోజు జిల్లాకు రావడం జరిగింది. క్రిబ్కో మరియు ఎన్.బి.సి.ఎల్ యూరియా మొత్తం 1300 టన్నులు యూరియా ఈ వారంలో జిల్లాకు రావడం జరిగింది. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జిల్లా యంత్రాగం మరియు జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండలవ్యవసాయఅధికారిని సంప్రదించవచ్చు. యూరియా నిల్వలు అవసరాలకు పూర్తిగా సరిపడే విధంగా సన్నద్ధంగా ఉన్నాయి.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు కు తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మన సాక్షి:



మండలం లోని పలు చోట్ల రోడ్ల పై ప్రమాదాలు జరిగాయి. ఐదుగురు కు తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రోడ్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం కు చెందిన వేణుకుమార్, సంధ్య దంపతులు మరియు చిన్నారి ని బైక్ పై కోదాడ వైపు వస్తున్నారు. మండలం లోని ఆచార్లగూడెం వద్దకు రాగానే...బైక్ అదుపు తప్పి...పడిపోయారు. ఈ ప్రమాదంలో భార్య, భర్తలకు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని 108 ద్వారా ఖమ్మం తరలించారు. అదే విధంగా నేలకొండపల్లి కి చెందిన షేక్ మదర్సవలీ (30) అనే యువకుడు కోదాడ వైపు నుంచి నేలకొండపల్లి కి వస్తుండుగా... పెట్రోల్ బంక్ సమీపంలో డివైండర్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అదే విధంగా మండలం లోని చెరువుమాధారం క్రాస్ రోడ్ వద్ద బైక్ నుంచి పడి ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని కోదాడ తరలించారు.

# పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షులుగా గౌస్ బాషా



రామసముద్రం,పిబ్రవరి 23,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్వపు పుంగనూరు సమితి అధ్యక్షులుగా రామసముద్రంఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న గౌస్ బాషాను మదనపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా రెడ్డెమ్మ, జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్, కోశాధికారి సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ రమాదేవి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బాలాజీ, రామమూర్తి, కో-ఆప్షన్ మెంబర్ నాగరాజ ఎన్నికయ్యారు.ఎన్నికైన వారిని పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.

# ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు



నాచారం, ఫిబ్రవరి23,మన సాక్షి

నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ లోప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో వేడుక లకు పాఠశాల చైర్మన్ నవీనతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, అనుష జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రైమెరీ విద్యార్థులు పొందిన నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థుల నృత్యాలు, మనోహరమైన స్కిట్లతో పాఠశాల వేదిక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా అతిథిలు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ అనేది ప్రీస్కూల్ జీవితంలో ఒక ప్రత్యేకమైన మైలురాయి అన్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో మరింత ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారి విజయాలకు దోహదపడతాయని అన్నారు. ప్రిన్సిపల్ సుమా మీనన్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి లక్షణాలు నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దే బాధ్యత ఇటు గురువులతో పాటు తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులు గ్రాడ్యుయేట్ దుస్తులు టోపీలను ధరించి తమ డిగ్రీలను అందుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుక ఏప్పటికి చిరస్మరణీయంగా నిలుస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్, ప్రి ప్రైమెరి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ రాంబాబు

## బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గా వడ్ల శ్రవణ్ కుమార్



నారాయణపేట టౌన్ , ఫిబ్రవరి 23 మనసాక్షి

విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బందిగి రాంబాబు ను ఎన్నుకున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర ప్రచార ప్రముక్ పగుడాకుల బాలస్వామి తెలిపారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఈనెల 21,22, 23వ తేదీల్లో భాగ్యనగర్ సమీపంలోని రాష్ట్రీయ విద్యా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థగతంగా నారాయణపేటను కొత్త జిల్లాగా ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా కొత్త జిల్లాకు మొట్టమొదటి అధ్యక్షుడిగా రాంబాబును నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. బాల్యం నుంచి హిందుత్వ భావాలు కలిగిన రాంబాబు ప్రస్తుతం నారాయణపేట పట్టణ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం బాలస్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా గతంలో నారాయణపేట పట్టణ ఉపాధ్యక్షులుగా పనిచేసిన కన్న శివకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మద్దూర్ ప్రఖండ ప్రముక్ గా పనిచేసిన జోగు సాయప్పను జిల్లా సహకార్య దర్శిగా నియమించినట్లు తెలిపారు. వీరితోపాటు నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ గా వడ్ల శ్రవణ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. శ్రవణ్ కుమార్ ప్రస్తుతం బజరంగ్దళ్ నారాయణపేట పట్టణ కన్వీనర్ గా కొనసాగుతున్నారు. సంస్థాగతంగా విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులకు రాష్ట్ర కమిటీ తరపున బాలస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు.


# కాంగ్రెస్ సేవాదళ్ జాతీయ జెండాను ఆవిష్కరణ

ధర్మారం. ఫిబ్రవరి, 23: మన సాక్షి,



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రములో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తావద్ద దేశావ్యాప్తంగా ఆదివారం రో జు న వ ం న జా తీ వ త క ం ఎ గు ర వే శా రు. అనవయితీగ వస్తుంది రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్,అదేశలా అనుసరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో అన్ని మండలంలో జెండా ఆవిష్కరణలు ఎగరేశారు రాష్ట్ర అధ్యక్షుల అనుసరం ఎగురా వేశారు.పెద్దపల్లి జిల్లాలో ఎగురావేయడం జరిగింది ఇకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ధర్మారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంగేమ్ రాజకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రఫీ, ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వోడ్నాల శంకరయ్య , గాజుల నర్సయ్య, ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంకురార్పణ తో రాజగోపుర ప్రతిష్ట మహోత్సవం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 23 మనసాక్షి

అతి పురాతనమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్లో దేవాలయ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అంకురార్పణతో మొదలైంది. ఈనెల 26 ఫిబ్రవరి బుధవారం వరకు ఉంటుందని ఆలయ ట్రస్ట్, అర్చకులు తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన సుమారు 400 సంవత్సరంల కిందట నిర్మించినది. ఈ యొక్క శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వైభవం చాటే విధంగా దేవాలయ మహా రాజ గోపురం నిర్మాణం చేయడం జరిగిందని, ఆ రాజగోపాల ప్రతిష్టను కుంభ ప్రోక్షణమును శ్రీ దండి చిన్న రామానుజ జీయర్ స్వామి కరకమలంల చేత ప్రాణ ప్రతిష్ట, కుంభ ప్రోక్షణ మహోత్సవము జరుగుతుందని అల్వాల్ భక్తులు ప్రజలందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో యజ్ఞా చార్యులు లక్ష్మణాచార్యులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు పరంధామ రంగారావు, నాగన్న, తిరుపతిరావు, సీతారామరావు , చలపతిరావు, చంద్ర ప్రకాష్ రావు, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోడను కూలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట రూరల్,ఫిబ్రవరి 23, మన సాక్షి:



అక్రమంగా తన ఇంటి గోడను కూలగొట్టి సీసీ రోడ్డు పోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితులు దాసరి మైసయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఆయన నివాస ప్రహరి గోడ ధ్వంసం చేసిన ప్రదేశంలో మీడియాతో మాట్లాడారు. 2004లో 304 సర్వే నెంబర్లో భూమిని కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేసుకున్నట్లు చెప్పారు. గత కొంత కాలంగా గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు తమ ఇంటి గోడను తొలగించి అక్కడ నుంచి అక్రమంగా రోడ్డు వేయాలని ప్రయత్నిస్తుంటే అధికారులను, కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపీడీవోతో పాటు మండల అధికారులకు కోర్టు నుంచి రోడ్డు వేయొద్దని నోటీసులు సైతం ఇచ్చామన్నారు. అయినా గ్రామానికి చెందిన దాసరి శ్రీను, పోకల వరుణ్, సూరారపు యుగేంధర్, దాసరి నర్సయ్య, మేడి లచ్చయ్య, జయమ్మ, పుష్ప, నిర్మల, సుశీలతో పాటు కొంత మంది తాము ఇంట్లో లేని సమయం చూసి గోడను తొలగించి 9 ఫీట్ల వెడల్పుతో రోడ్డును పోశారని వాపోయారు. అక్రమ రోడ్డును తొలగించి ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవద్దని భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

# బీమా చెక్ పంపిణీ



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మన సాక్షి:

మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన మాతంగి ఆశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు కు బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ ఉన్నందున్న పార్టీ తరుపున బీమా చెక్కు ను ఆయన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య చేతుల మీదుగా అందించారు. ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పార్టీ కార్యాకర్తలకు బీమా సౌకర్యాం కల్పించిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ, వంగూరి మహేష్, గుగులోత్ నాగయ్య, బొల్లికొండ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన గురుకుల ప్రవేశ పరీక్ష

నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మన సాక్షి:



సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతమైంది. 2025-26 సంవత్సరానికి గురుకులంలో 5, 6, 7, 8, 9 తరగతులకు చెందిన విద్యార్థుల ప్రవేశం కోరకు పరీక్ష నిర్వహించారు. నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాల కేంద్రంలో 477 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా జిల్లా నలుమూలల నుంచి 471 మంది పరీక్షకు హజరయ్యారు. ఆరుగురు మాత్రం హజరు కాలేదు. పరీక్ష పేపర్ల ను పోలీస్ స్టేషన్ నుంచి బందోబస్తు నడుమ కేంద్రంకు తీసుకొచ్చారు. విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం కు రావటంతో గురుకులం సందడి గా మారింది. పరీక్షలను డిపార్ట్మెంట్ ఆఫీసర్ మల్లయ్య, చీఫ్ సూపరిండెంట్ యం.పద్మావతి లు పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఇన్విజిలేటర్స్, సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో సీసీ రోడ్డు ప్రారంభం



దోమ ఫిబ్రవరి 23 మన సాక్షి.

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త పేట ఆనంద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. రూ. 17 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు పండుగల సాయన్న విగ్రహం నుండి గ్రామ పంచాయతీ వరకు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ దనేశ్వర్,మొగులయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కె.చంద్రకాంత్,మొగులయ్య,ఈశ్వయ్య, నరేష్, తదితరులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు

# మహిళల ఉపాధి కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ఫిబ్రవరి 23 మనసాక్షి:**



బ్లూ ఓషియన్ ఆదాబ్ హైదరాబాద్ తెలుగు దిన పత్రిక వారి ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ లో మహిళా ఉద్యోగ మేళలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టు కుంటున్నారని తెలంగాణలో ఇంటర్నేషనల్ కంపెనీలు రావడానికి కృషి చేసి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్నేషనల్ కంపెనీలు రావడం వల్ల ఈ ప్రాంతంలో నివాసం ఉన్న ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారని మరియు ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని ఆదిభట్లలో కంపెనీలు రావడం వల్ల ఉపాధి దొరుకు తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని కడ్తాల్ ఆమనగల్లు వెల్దండ తలకొండ పల్లి ప్రాంత మండలాలలోని 10వ తరగతి పాస్ అయ్యుండి 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు ఉన్న యువతి లకు ఫాక్స్ కాన్ ఇంటర్నేషనల్ కంపెనీలో ఉద్యోగుల కొరకు మహిళా ఉద్యోగమేల నిర్వహించడం మంచి శుభ సూచకమని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలో ఉన్నందు వలన ఈ ప్రాంత వారికి ఉపాధి దొరుకు తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు కోరారు.బ్లూ ఓషియన్ ఇంటర్నేషనల్ కంపెనీ దాదాపు యాభై కంపెనీలకు ఏజెన్సీగా పని చేస్తున్నామని కంపెనీ నిర్వాహకులు రిటైర్ ఐఏఎస్ ఆఫీసర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ మా కంపెనీ హెడ్ ఆఫీస్ చెన్నై ఆంధ్రలో ఉందని నూతనంగా తెలంగాణలోని ప్రారంభించా మని ఈ ప్రాంతంలో కూడా మా కంపెనీ యొక్క కార్యక్రమంలో ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే ప్రధానంగా మహిళలకు ఉపాధి కొరకు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంత మహిళలను కోరారు.కంపెనీ నుండి వారికి ఉచిత బస్సు సౌకర్యం కంపెనీలో భోజనం మెడికల్ సౌకర్యం పిఎఫ్ అన్నీ వసతులు కల్పిస్తా మని సంవత్సరానికి దాదాపు 2 లక్షల రూపాయలు సంపాదించు కోవచ్చని ఒకరి మీద ఆధార పడ కుండా ఉండొచ్చని జీవనో పాధి చేసుకో వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్,టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా,డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల్ చందోజి, ఆమనగల్లు మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ,తలకొండ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి,ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతి నిధులు శ్రీకాంత్ బృందం,బ్లూ ఓసీయన్ ప్రతినిధులు మంగబాబు, సుబ్బారావు,మణిరత్నం, కోటేశ్వర్,ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు జివి.రామకృష్ణ, కృష్ణ కిషోర్,పిప్పల్ల వెంకటేష్, మహిళలు,లు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

## బహుజన రాజ్య స్థాపనకై ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమవ్వాలి



**వెంకటాపురం ఫిబ్రవరి 23 మన సాక్షి**

వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో తాటి సంజయ్, వేల్పుల బాబురావులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది ముందుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జ్ తడికల శివకుమార్ ముందుగా పార్టీ కండువా కప్పి వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తాటి సంజయ్, బాబురావు పార్టీలో చేరడం యంతో శుభపరిణామమని, పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు బీఎస్పీ మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీలను రాజ్యాధికారానికి తీసుకు వస్తుందని బహుజన రాజ్య స్థాపన కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యం అవ్వాలని బిఎస్పీ ఉద్యమంలోకి వరవడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు వెంకటాపురం మండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు వెంకటాపురం మండలం పార్టీ అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఉపాధ్యక్షులు కంతి నేత్రానంద్ పార్టీ నాయకులు అంగాల సాయి తదితరులు పాల్గొన్నారు

# వాయిలసింగవరంలో లింగామంతుల జాతర సంబరాలు



**అనంతగిరి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించే లింగమంతుల స్వామి జాతరకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని యాదవులు బోనాలతో వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు వీరి వెంట గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి





**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 23 మనసాక్షి:**

మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు. పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలను, కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్, టిజిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వరావు, బాబు మోహన్‌రావు జెవిఆర్ బొక్కా దయాకర్ అనిల్ అంబేద్కర్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 23 మనసాక్షి**

జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షిక బ్రహ్మోత్సవం. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వెలసిన శ్రీ వేంటేశ్వర స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 25 మంగళవారం నుండి మార్చ్ 7 శుక్రవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. మంగళవారం సాయంత్రం అంకురార్పణతో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. మొదటిరోజు బుధవారం ఉదయం ధ్వజారోహణ, సాయంత్రం ఏడు గంటల నుండి శ్రీవారు పెద్దశేష వాహనంపై తిరు వీధుల్లో విహరిస్తారు. రెండవ రోజు గురువారం ఉదయం చిన్న శేష వాహనం, సాయంత్రం హంస వాహనం, మూడవరోజు శుక్రవారం ఉదయం సింహ వాహనం సాయంత్రం ముత్యపు పందిరి వాహనం, నాలుగవ రోజు ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం సర్వభూపాల వాహనం, ఐదవ రోజు ఉదయం మోహిని అవతారం, సాయంత్రం స్వామివారికి ఎంతో ఇష్టమైన గరుడ వాహనం సేవ, ఆరవ రోజు ఉదయం హనుమంత వాహనం సాయంత్రం గజ వాహనం, ఏడవరోజు ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనం, 8వ రోజు ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనం, 9వ రోజు ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, అనంతరం బ్రహ్మోత్సవాలలో చివరి రోజు శ్రీ భూ సమేత శ్రీనివాసుడికి శ్రీ పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి సేవించి తరించగలరని కోరారు.

# పెద్దకురపల్లెలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



**రామసముద్రం,పిబ్రవరి 23,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీలోని పెద్దకురప్పల్లె గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో . ఆదివారం ఉదయం నుంచి పారిశుద్య పనులు కార్మికులుచే నిర్వహించారు. సురేంద్రబాబు మాట్లాడుతూ సీజనల్ రోగాలు రాకుండా ఉండాలంటే మురికి కాలువలు శుభ్రంగా ఉండాలని ఇంట్లో ఉన్న తొట్టెలలో నీటిని మార్చుతూ ఉండాలని నీళ్లు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసుకోవాలన్నారు. ఇంటంటా చెత్త సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, పంచాయతీ సెక్రటరీ సురేంద్రబాబు, హరిప్రసాద్ నాయుడు, అమర భూలక్ష్మి,కార్మికులు పాల్గొన్నారు.

# మూడవరోజు ముమ్మరంగా దర్గాను దర్శించుకున్న భక్తులు



**చింతపల్లి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

మతసామరస్యానికి మరో పేరు గాంచిన పీకే మల్లేపల్లి మహమ్మద్ లతీఫ్ సాహెబ్ దర్గా ఉరుసు ఉత్సవాలను తిలకించేందుకు గత రెండు రోజుల నుండి వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేసి తమ మొక్కలు చెల్లించుకుంటున్నారు. అందులో భాగంగానే ఆదివారం హైదరాబాదు, రంగారెడ్డి, నల్లగొండ, జిల్లాల నుండే కాకుండా ఆంధ్ర ప్రాంతం నుండి,గుంటూరు, మాచర్ల, తదితర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు విచ్చేసి ఈ దర్గాను దర్శించుకోవడం విచ్చేస్తున్నారు. ఈ సంవత్సరం 56వ ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ భక్తులు ప్రతి ఏటా ఏ విధంగా వచ్చి దర్గాను దర్శించుకున్నారో అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వేలాదిమంది భక్తులు తరలివచ్చి వారి,వారి ముక్కులను చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి భక్తులకు దర్గా కమిటీ నిర్వాహకులు దర్గా ప్రాంగణంలో సకల సౌకర్యాలు సమకూరుస్తున్నారు. ప్రతినిత్యం వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, జిల్లా ముఖ్య అధికారులు, జిల్లా,రాష్ట్ర నాయకులు మండల అధికారులు, ఈ దర్గాను దర్శించుకుంటున్నారు. ఈ దర్గా దర్శనం కోసం విచ్చేసినటువంటి భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం దర్గా కమిటీ నిర్వాహకులు చేపడుతున్నారు. గత మూడు రోజులుగా ఉరుసు ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నాంపల్లి సిఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ బి యాదయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో తగిన బందోబస్తు ఏర్పాటు చేసి ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. పలువురు జిల్లా ప్రముఖులు ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్న సందర్భంగా వారికి తగిన బందోబస్తు ఎస్ఐబి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, కె.వి రమేష్ రాజు, దర్గా ముత్తవల్లి మొహమ్మద్ చాంద్ పాషా, సులేమాన్, యూసుఫ్ పాషా, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు.

# ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ 2003 బ్యాచ్ రీయూనియన్



**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 23: (మన సాక్షి):**

ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ (ఐబీఎస్) 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల రీయూనియన్ ఆదివారం ఇక్ఫాయ్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని 15 రాష్ట్రాలతో పాటు యుఎస్, యుకె, సింగపూర్, దుబాయ్ వంటి అంతర్జాతీయ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం వీరు గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలలో ప్రముఖ పదవులను అధిరోహించడంతో పాటు, కొందరు సక్సెస్‌ఫుల్ ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారు. ఈ వేడుకకు ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి, ఏఆర్ సి డీన్ ప్రొఫెసర్ జి.కె. శ్రీకాంత్, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎస్. వేణుగోపాల్ రావు, డీన్ ప్రొఫెసర్ డి. సతీష్, ఎస్ఎస్ డి జాయింట్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలబెట్టిన ముఖ్యాంశం ప్రఖ్యాత పూర్వ విద్యార్థులు డా. మహేష్ భాంగ్రియా, ఉపేంద్ర ధర్మాధికారి లాంచ్ చేసిన రెండు పుస్తకాలు. డా. భాంగ్రియా తన పుస్తకం 'కార్పొరేట్ అడ్వెంచర్స్' ను ఆవిష్కరించగా, ఉపేంద్ర ధర్మాధికారి 'ది ప్రిన్సెస్ ఇన్ బ్లాక్' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని భవిష్యత్తులో కూడా మద్దతుగా నిలిచే విధంగా తమ నిబద్ధతను మరింత బలంగా వ్యక్తీకరించారు. 2003 బ్యాచ్ విజయగాథను, ప్రపంచవ్యాప్త ప్రభావాన్ని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిపింది.

# దుబ్బతండాలో నాభి శిలా బొడ్రాయికి జలాభిషేకం



**పెన్ పహాడ్,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

మండలంలోని దుబ్బతండ లో నాభి శిల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం తండాలో విగ్నేశ్వర హోమం, నాభి శిల బొడ్రాయి కి మహిళలు భారీగా జల బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. తండాలలో పచ్చని తోరణాలతో అలంకరించి వేద పండితులు వేదమంత్రాల మధ్య నాభి శిల బొడ్రాయి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. సోమవారం తండాలో పురవీధులలో ఊరేగింపు అనంతరం నాభిశిల బొడ్రాయిని ప్రతిష్టాపన జరుగుతుందని తండా లోని ప్రజలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో భక్తులు తాండ ప్రజలు మహిళలు భారీగా పాల్గొన్నారు

# లైఫ్ చేంజర్‌గా ఉండాలి.. భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలి..

**మదనపల్లె, ఫిబ్రవరి 23, మన సాక్షి:**



టెక్నాలజీ నిత్య జీవితంలో భాగమైంది..జీవన విధానాలను మార్చడంతో పాటు అనేక మార్పులకు కారణమవుతోంది. విద్యార్థులకు చదువు సంధ్యలు ఉపాధి ఉద్యోగాల కోసమే కాదని జీవితాన్ని చక్కగా నిర్మించుకోడానికి శక్తివంతమైన గొప్ప ఆయుధంగా ముందుకు సాగాలని అంగళ్లులోని ప్రముఖ మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధినేత, కరస్పాండెంట్ డాక్టర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి పిలుపునిచ్చారు. కళాశాలలో రెండు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా పండగ వాతావరణంలో జరిగిన అశ్వ-2కె25 ఫెస్ట్ లో ఆయన కీలక సందేశం ఇచ్చారు. విద్యార్థి దశ అనేది భవిష్యత్ జీవితానికి బలమైన పునాది నిర్మించడం లాంటిదన్నారు. విజయం అంటే గమ్యం కాదన్నారు. అది నిరంతర ప్రయాణమన్నారు. జీవితంలో ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శారీరకంగా మానసికంగా బాగుండాల్సిన అవసరం ఉందన్నారు.

చక్కటి ఆరోగ్యంతో జీవిత కాలం పెరుగుతుందన్నారు. అంతేగాకుండా ఉన్న స్థానం వదిలిపెడితేనే ఉన్నత స్థానం సాధ్యం కాగలదన్నారు. ఎలాంటి సమాచారం కావాలన్నా సెర్చ్ ద్వారా క్షణాల్లో ఆవిష్కృతం అవుతోందన్నారు.ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు విలువ పెంచుకోవాలన్నారు. ఇందుకు సమర్థత, సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మాట కూడా అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. పదానికి ప్రపంచాన్ని మార్చే శక్తి ఉందన్నారు. మాట్లాడే బాషా చెప్పే మాట పదునుగా ప్రభావవంతంగా ఉండాలన్నారు. ఎవరు ఎలాంటి వారో వారి మాట ద్వారా తెలుసుకోవచ్చన్నారు. విద్యకు జీవితాలను, జీవనాన్ని మార్చడమే కాదు మార్చే శక్తి కూడా ఉందన్నారు.

విద్యార్థులు చదువు సంధ్యల్లో రాణించి సమాజాన్ని మార్చే సామాజిక, వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా, నాయకులుగా, వ్యాపార వేత్తలుగా వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి బాగుపడినప్పుడే తనకు సంతోషమన్నారు. ఇదిలా ఉండగా రెండు రోజుల పాటు ఎంతో అట్టహాసంగా జరిగిన అశ్వ-2కె25 సక్సెస్ గా జరిగింది. సినీ నటి నేహా శెట్టి కూడా తన అందచందాలతో వయ్యారాలు వంపు సొంపులతో కుర్రకారును ఉర్రూతలూగించారు. డ్యాన్సులు వేసి ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఆట పాటలతో మునిగితేలారు. ఎంజాయ్ చేశారు. కళాశాలలో అశ్వ తీయని జ్ఞాపకంగా నిలచిపోయింది. ఏర్పాట్లు చేయడానికి నెలగా అధ్యాపకులు,విద్యార్థులు, సిబ్బంది పడిన కష్టం అశ్వ-25 విజయానందంలో ఆవిరైపోయింది

## వసంత వేడుకలలో పాల్గొన్న దేవస్థాన చైర్మన్ ఇందుర్తి

**అర్వపల్లి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**



స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ గా ఉండి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను తన చేతుల మీదుగా నిర్వర్తించడం తన పూర్వజన్మ సుకృతమని దేవస్థాన చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి అన్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన వసంతోత్సవ వేడుకలు, దొంగల తోపు వేడుకలు, ఆదివారం నిర్వహించారు. ఎంతో శ్రమిస్తే గాని పూర్వజన్మ సుకృతంతో తనకు ఈ యోగం వచ్చిందని తనకు సహకరించిన నాయకులకు, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, లక్ష్మీ నరసింహ స్వామి భక్తులకు అందరికి కూడా రుణపడి ఉంటామనీఅన్నారు, బ్రహ్మోత్సవల సందర్భంగా తనకు సహకరించిన నాయకులకు కార్యకర్తలకు దేవాదాశాఖ సిబ్బందికి, ఆలయ అర్చకులకు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు

## నాయకులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**దామరచర్ల,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

దామరచర్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ సద్దాం కాలికి ఫ్రాక్చర్ అయిందని తెలుసుకొని దామరచర్ల మండల కేంద్రంలోని సద్దాం వారి ఇంటికి వెళ్లి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీరా రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు సద్దాంను పరామర్శించారు. అనంతరం అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దగ్గర నుంచి నాయకుల వరకు ఎలాంటి సమస్యలు వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారిని ఆదుకుంటుందని ఎంపీ రఘువీరారెడ్డి అన్నారు. కార్యకర్తల యోగ క్షేమాలని పార్టీకి ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షం



**అర్వపల్లి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అర్వపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల7 సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలో జరుగుతున్న సిసి రోడ్ల పనులను పరిశీలించి మాట్లాడారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఆధ్వర్యంలో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామపంచాయతీ పరిధిలో బయ్య పిచ్చయ్య ఇంటి నుండి పాల బిందెల మల్లయ్య ఇంటి వరకు 10 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా మరి బాయ్ తండా నుండి మేడి బాయ తండ వరకు సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందడి పూర్ణ చంద్ర రెడ్డి, తో కలిసి పల్ల దావకాన, దుర్గమ్మ తల్లి గుడి వద్ద నుండి మరి బాయ్ తండా వరకు ప్రతిపాదనలుపంపినట్లు, తెలిపారు

## దర్గాలో కంకణాల వెంకట్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

**చింతపల్లి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**



హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నెలకొని ఉన్న ఈ దర్గా నల్లగొండ జిల్లాలోనే రెండో జాన్ పాడుగా విరాజిల్లుతుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో ఈనెల 21 నుండి ప్రారంభమైన ఉరుసు ఉత్సవాల కార్యక్రమం లో భాగంగా ఆదివారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, దర్గా కమిటీ చైర్మన్ కె.వి రమేష్ రాజు దర్గా కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి దర్గాలో వారిచే ప్రత్యేక ప్రార్థన చేయించారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు నా చిన్నతనం నుండి ఈ దర్గాను ప్రతి ఏటా ఉరుసు ఉత్సవ కార్యక్రమాల సందర్భంగా దర్గా ను తప్పక దర్శించుకుంటున్నాన నీ, పెద్దలు స్వర్గీయ దర్గా వ్యవస్థాపకులు మహమ్మద్ లతీఫ్ సాహెబ్ తనకు సుపరిచితులని వారన్నారు. నేను కూడా ఇదే మండలానికి చెందిన వ్యక్తిని కాబట్టి నాకు లతీఫ్ సాహెబ్ అంటే ఎంతో అభిమానం అని వారన్నారు . వారు మన మధ్య లేనప్పటికీ ఈ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలో కూడా ఎంతో పేరు ప్రతిష్టలు పొందారున్నారు. ఈ దర్గా నిర్వాహణ కోసం ఉరుసు ఉత్సవాల కోసం ఎంతో శ్రమకూర్చారన్నారు. అలాంటి వ్యక్తులను భక్తులు ఎప్పుడు మర్చిపోలేను అన్నారు. అందులో భాగంగానే భక్తులకు ఉన్న నమ్మకంతో వేలాది మంది భక్తులు ఈ దర్గాను దర్శించుకోవడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు . ప్రస్తుతం వారి కుమారులు ఈ దర్గా ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు క్రమశిక్షణతో భక్తి భవంతో నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. జిల్లా నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి విచ్చేసినటువంటి భక్తులకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. ఈ దర్గా మునుముందు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకోసం భవిష్యత్తులో దర్గా అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం దర్గా కమిటీ నిర్వాహకులు, చైర్మన్ కె.వి రమేష్ రాజు, దర్గా ముత్తవల్లి మొహమ్మద్ చాంద్ భాష, యూసుఫ్ పాషా, జాన్మియా, షరీఫ్ తదితరులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్ గౌడ్, కాటుకూరి నారాయణ గౌడ్, బాదెపల్లి వెంకటయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, అభిలాష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాజు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ లో చేరిన బీజేపీ నాయకులు

**దేవరకొండ ఫిబ్రవరి 23 మనసాక్షి :**



దేవరకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బొడ్డుపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య గౌడ్ అతని అనుచరులు అలాగే కొమ్మేపల్లి గ్రామానికి చెందిన దర్శనం శ్రీనివాస్ గార్లు నియోజకవర్గ అధ్యక్షులు సిద్దార్థ మౌర్య అద్వర్యం లో బీఎస్పీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బెహెన్జి మాయావతి నాయకత్వాన్ని బలపరిచి అడుగడుగున అన్యాయానికి గురవుతున్న బహుజన్ సమాజాన్ని సంఘటితంగా ముందుకు నడిపిస్తూ రాజ్యాధికారాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన పార్టీ జిల్లా నాయకులకు నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలను చైతన్య పరిచి బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యదర్శి ఇమ్రాన్ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపల్లిలో అఖండ హరినామ సప్తాహ



**కంగ్టి, ఫిబ్రవరి 23, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఎంపల్లి కాశీ విశ్వనాథ ఆలయంలో ఈనెల 21నుంచి 27 వరకు ఆఖండ హరినామ సప్తహం ప్రారంభించినట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు సప్తాహం , కాకడ హారతి, కీర్తన, భజన జాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు సోమవారం రాత్రి నందు మహారాజ్ కీర్తన ఉంటుందని తెలిపారు.కావున భక్తులు సమయానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## భారతదేశ స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే మహరాజ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరీ 23, మన సాక్షి:**



సంఘ సంస్కర్త,స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు సంత్ గాడ్గే బాబ మహారాష్ట్రలోని సామాన్య కులవృత్తి చేసుకునే రజక కులంలో పుట్టి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చెస్తూ, పరిశుభ్రత గురించి బోధించేవారు. బోధించడమే కాకుండా ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ ఊరిలోకి ప్రవేశించగానే తన దగ్గర ఉన్న చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారు.భారతదేశ స్వచ్ఛ భారత్ పితామహుడు అనే పేరు ఆయనకు ఉంది.మనుషుల్లో పేదరికం అసమానతలు పోవాలంటే అది చదువు ద్వారానే సాధ్యమని చెప్పి ఊరూరా తిరుగుతూ బిచ్చమెత్తి వచ్చిన డబ్బులతో పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించారనీ లింగంగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్ , కుమ్మరి కుంట్ల సుధాకర్ , మహేష్, మదన్ ప్రసాద్ ,రాకేష్ ,గణేష్, నవాజ్, శివ, చింటూ ,వెంకటేష్ , పవన్ ,రమేష్ , నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**సూర్యాపేట,ఫిబ్రవరి 23,మన సాక్షి:**




ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం టిపిటిఎఫ్ సంఘం కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5 శాతం పిఆర్ సి ఇస్తామంటె 30 శాతం సాధించడంలో తాను ప్రధాన పాత్ర పోషించానని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించినట్లు చెప్పారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ రామ నరసయ్య టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు , పుప్పాల వీరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి , సిహెచ్ భిక్షం రాష్ట్ర కౌన్సిలర్, కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు, ఎం పూర్ణచంద్రరావు , ఎన్ సోమయ్య,ఎస్ అనిల్ కుమార్, జే యాకయ్య, పి శ్రీనివాసరెడ్డి, జి వెంకటయ్య, బి ఆడం, ఎన్ నాగేశ్వరరావు, బి రమేష్, సిహెచ్ రమేష్, కే పాండురంగ చారి, కే జ్యోతి, సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఏ జనార్దన్ రావు, సాంబయ్య, ఆర్ సీనయ్య, ఆర్ శీను, ఏ సీనయ్య, కరుణాకర్ రెడ్డి, దయాకర్ ,రాంజీ , ఆనంద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎస్వి మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు




**రామసముద్రం,పిబ్రవరి 23,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మూగవాడి పంచాయతీ గ్రామ పంచాయతీ గొల్ల పల్లె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు సృజన మూర్తి, రెడ్డివీరేగౌడ్, గంపనపల్లె సుబ్రహ్మణ్యం కర్నూల్ వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్వి మోహన్ రెడ్డి సృజన మూర్తి తో నియోజకవర్గం,మండల వైసీపీ పార్టీ గురించి చర్చించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో కర్నూల్ వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి వెంటనే స్పందించి త్వరలోనే మదనపల్లి వస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నా సృజన మూర్తి, రెడ్డివీరేగౌడ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి శివరాత్రి వేడుకలకు మాజీ మంత్రికి ఆహ్వానం

**సూర్యాపేట రూరల్, 23, ఫిబ్రవరి, మనసాక్షి**



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రక శివాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి దంపతులు హాజరు కావాలని ఆదివారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి ఆహ్వానం అందించారు. ఆయన వెంట రాపర్తి మహేష్ కుమార్, జెర్రిపోతుల బిక్షం, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.

# అంజనపల్లి జానయ్య జీవితం స్ఫూర్తిదాయకం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**పెన్ పహాడ్,ఫిబ్రవరి 23,మన సాక్షి:**




అంజన పల్లి జానయ్య జీవితం స్ఫూర్తిదాయకంమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారంసూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చెట్ల ముకుందాపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం సీనియర్ నాయకులు అంజనపల్లి జానయ్య సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చెట్ల ముకుందాపురం గ్రామంలో సామాన్య వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టిన అంజన పల్లి జానయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని చేసినగొప్ప నేత అని అన్నారు.

చదువు తక్కువగా ఉన్నపార్టీ నిర్ణయాలను, విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో అంజన పల్లి కుటుంబం నిర్వహించినప్రముఖ పాత్ర పోషించారనిగుర్తు చేశారు. పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడినత్యాగశీలి అంజన పల్లి జానయ్య అన్నారు. అంజన పెల్లి జానయ్య భార్య పిచ్చమ్మ వ్యవసాయ కార్మిక సంఘంలో, మహిళా సంఘంలో పనిచేశారని చెట్ల ముకుందాపురం గ్రామం నుండి ఒక పర్యాయం ఎంపీటీసీగా, మూడుసార్లు కొక్కిరేణి సొసైటీకి సింగిల్ నుండో డైరెక్టర్ గా గెలిసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందన్నారు. 8 మంది ఆడపిల్లలను కానీ వారికి విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో అంజన పెల్లి జానయ్య, పిచ్చమ్మల పాత్ర గొప్పదన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూగ్రామంలో వచ్చినప్రజా సమస్యలనునిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగా పరిష్కరించడంలో అంజన పల్లి జానయ్య, పిచ్చమ్మ కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లోతాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడికడదాకా కమ్యూనిస్టు యోధుడుగానిలబడిఆ గ్రామ ప్రజల మనసులను చురగున్నమంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు జానయ్య అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలనిపిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినఈ సంతాప సభలోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మట్టి పెల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వట్టపు సైదులు, మిట్ట గనుకుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులుబి.రాంబాబు, సిపిఎం పార్టీ మండల నాయకులు రణపంగా కృష్ణ, మడ్డి అంజి బాబు, కొండమీది రాములు, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నందిగామ సైదులు, కట్టెల విజయ్ కుమార్, ధనియాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబాహరి దేవ్ సింగ్ మహారాజు జయంతి

**సూర్యాపేట రూరల్,ఫిబ్రవరి 23, మన సాక్షి:**



సంతు నిరంకారీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సద్గురు బాబా హరిదేవ్ సింగ్ మహారాజు 66వ జన్మదిన వేడుకలు సూర్యాపేటమండల పరిధిలోని ఆదివారం కేసారం సంతు నిరంకారీబ్రాంచ్ ప్రాంగణంలో సూర్యాపేట బ్రాంచ్ సంయోజకులు కడారి సరళ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యవస్థలో కులం ఒక్కటే సద్గురు మానవత్వపు మిషన్ అందరికీ బ్రహ్మ జ్ఞానాన్ని ఉపదేశం ఇచ్చి మానవులంతా సమానమే అని ఈరోజు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని సూర్యాపేట బ్రాంచ్ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. అనంతరం ప్రాజెక్ట్ అమృత్ టీమ్ లో భాగంగా స్వచ్ జల్, స్వచ్ మన్ కార్యక్రమంలో గ్రామములో ఉన్న బస్వాయి కుంట చెరువులో నీటిలో ఉన్న పిచ్చి మొక్కలను చెట్లను పొదలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పారపు రమాదేవి విద్యాసాగర్, సూర్యాపేట యోగా గురువు చాడపాపిరెడ్డి లక్ష్మి, సంచాలికహరీష్, సంచాలిక అంజలి రవి, సంచాలిక శిక్షణ రాజేష్ అరుణ, లక్ష్మి గ్రామ పెద్దలు దండ ధరణిధర్ రెడ్డి, దండ డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ భీ%శీ%రెడ్డి రమేష్ రెడ్డి, సేవాదళ్ మహాత్ములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నవసమాజ నిర్మాతలుగా ఎదగాలి

## కైరళి స్కూల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23, మన సాక్షి:**




విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి నవసమాజ నిర్మాతలుగా ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో బంగారు గడ్డలోని కైరళి స్కూల్ లో 2015 నుంచి 2021 వరకు సెవెంత్ క్లాస్ ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హమీద్ షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వ విద్యార్థులను సమీకృతం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ షేక్ అహ్మద్, పూర్వ ఉపాధ్యాయుడు, ఆర్గనైజర్ బాబా షర్ఫోద్దీన్ లను ఈ సందర్భంగా హమీద్ షేక్ అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత భావి పౌరులని అభివర్ణించారు. ప్రతి విద్యార్థి వారి యొక్క తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, ఆపదలో సాయం చేసిన ఆపన్నులను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దని కోరారు. కైరళి స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ మెరుగైన ఫలితాలను కనబరుస్తున్నారని అన్నారు. నాణ్యమైన విద్యకు కైరళి స్కూల్ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అభివర్ణించారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులను వారి టీచర్స్ అకాడమిక్ తో పాటు క్రీడల్లోనూ మెరికల్లా తీర్చి దిద్దుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లోనూ కైరళి స్కూల్ విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, కైరళి స్కూల్ టీచర్స్ రహీమున్నీసా, రేష్మా, నసీమున్నీసా, బీపాషా, సంధ్యా, కైరళి స్కూల్ పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం



**పీఏపల్లి,ఫిబ్రవరి 23,మన సాక్షి:**

పీఏపల్లి మండలంలోని ఎల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భీల్యానాయక్ ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో వేదపండితుల ఆశిర్వవచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయకమిటీ సభ్యులు సత్కరించినారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహా , మాజీ సర్పంచ్ దేవపావత్ నరేందర్ , సుధాకర్ , మహేందర్ ,ఎర్ర యాదగిరి, రాంబాబు , కలకొండ కొండల్ , ఆంజనేయులు , విజేందర్ , వెంకటయ్య , ఉన్నారు

# శ్రీశ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవం

## పాల్గొన్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి



**దేవరకొండ ఫిబ్రవరి 23 మనసాక్షి :**

దేవరకొండ మండలంలోని పడమటి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచనాలు మరియు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మెన్ గోబోని వెంకట్ నారాయణ ,మండల అద్యక్షులు టీవీన్ రెడ్డి , పెద్ద అడిశర్ల పల్లి మండల అధ్యక్షులు వల్లపు రెడ్డి ,పల్లా లోహిత్ రెడ్డి , మాజీ సర్పంచ్ దస్రు నాయక్ , సురేందర్ రెడ్డి , పల్లా శ్రీకాంత్ రెడ్డి , నాగార్జున రెడ్డి , పల్లా రామ్ రెడ్డి , కొమ్ము రామస్వామి మాజీ ఎంపీటీసీ , కేతావత్ హరిలాల్ నాయక్ , నేనావత్ నాగార్జు నాయక్ , పల్లె అనిల్ తదితరులు ఉన్నారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్..!



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 23, మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో మఠంపల్లి మండలంలో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి ఇంటితాళం పలుగలగొట్టి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించారు. హుజూర్ నగర్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సీఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలంలో చోరీకి పాల్పడిన నిందితుల దగ్గర వారి వద్ద నుండి రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం స్వాధీన పరుచుకొని మఠంపల్లి ఎస్సై బాబు సమక్షంలో రిమాండ్ కు తరలించారు.

# నారాయణ పేట - మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల భూసర్వే కు సహకరించాలి

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 23 మనసాక్షి :-**



నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు,త్రాగునీరు అందించేందుకు చేపడుతున్న నారాయణ పేట - మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వే పూర్తి చేయుటకు అందరూ సహకరించాలి అని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ ఎత్తిపోతల పనులు చేపట్టుటకూ అధికారులు భూ సర్వే చేస్తుంటే రైతులు అడ్డుకోవడం వలన ప్రాజెక్టు పూర్తి చేయుటకు ఇబ్బందులు వస్తాయని అన్నారు.కావున ప్రజా ప్రతినిధులు,మేదావులు,అఖిల పక్ష నాయకులు రైతులకు నచ్చచెప్పి సర్వే పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ ఎత్తిపోతల పూర్తి అయితే జిల్లా లో లక్ష ఎకరాలకు సాగునీరు రావడం వలన వలసలు ఆగుతాయని,జిల్లా రైతులు బాగుపడతారని అన్నారు.జిల్లా కు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి ఉన్నారని కావున ఈ బంగారు అవకాశం సద్వినియోగించుకొని రైతులకు సాగునీరు అందించుటకు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని అన్నారు.భూమి కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్టం - 2013 ప్రకారం నష్ట పరిహారం ఇప్పిస్తామని భరోసా కల్పించి వెంటనే ఈ ఎత్తిపోతల పూర్తి కావడానికి ప్రయత్నించాలని తెలిపారు.

# రైతు భరోసా పూర్తిగా చెందని రైతులకు: మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన

**వేములపల్లి ఫిబ్రవరి 23 మన సాక్షి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా అందించే రైతు భరోసా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతు భరోసా పథకం రైతులకు అందని ద్రాక్షలాగా మారిందని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధనిఅన్నారు.ఆదివారం నాడు మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి ఇప్పటివరకు మూడు విడతలుగా మూడు ఎకరాల వరకు రైతు బంధు నిధులు విడుదల చేశారన్నారు.కానీ కొంతమంది రైతులకు ఎకరం అరెకరం వరకే డబ్బులు జమ అయ్యాయని తెలిపారు.

అందులోనూ రెండు ఎకరాలు ఉన్న రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు పడలేదని అంటున్నారు.మూడు ఎకరాలు ఉన్న రైతు పాస్ బుక్ లో రెండు,మూడు సర్వే నెంబర్లు ఉంటే ఒక సర్వే నెంబర్ కు పడితే మరో సర్వే నెంబర్ కు పడకపోవడం గమనార్హం.ఒకే రైతుకు చెందిన మూడు ఎకరాలకు కూడా పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం ప్రభుత్వం మరియు వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం అన్నారు.దీని గురించి సంబందిత వ్యవసాయ అధికారులను అడిగితే సాంకేతిక లోపం అని కాలం వెల్లబుచ్చుతున్నారు.అయితే గత ప్రభుత్వంలో లేని సాంకేతిక లోపం ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు ఉంది అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న కూడా ఇంకా పూర్తి స్థాయిలో భరోసా నిధులు జమ కాకపోవడం వలన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు.

మరోవైపు ప్రభుత్వం మార్చి 31 వరకు వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించారు కానీ అది సాధ్యమవుతుందా లేదా అనే సందేహం ప్రతి రైతు లోను ఉందన్నారు. అదేవిధంగా రైతు భరోసా పేరుతో రుణమాఫీ ఊసు ఎత్తే పరిస్థితి లేదని రైతులు నిట్టూర్చే పరిస్థితి ఉందన్నారు.

రైతు రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో అందించకపోవడం వలన రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ,పాలక వర్గాలు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మార్చి 31 వరకు రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

# సబ్ స్టేషన్ నిర్మాణం అడ్డగింత

## హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన సబ్ స్టేషన్ నిర్మాణమా?



**మేడిపల్లి,ఫిబ్రవరి 23 మన సాక్షి**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పి.ఎన్ నగర్,బి.ఎల్ నగర్ కాలనీల నివాస గృహాల మద్యలో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులు ఆపాలని కాలనీల వాసులు ధర్నా నిర్వహించారు.ఈ దర్నా కార్యక్రమానికి మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొని పనులను విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.ఎన్.ఆర్, బి.ఎల్.నగర్ పూర్తిగా నివాస గృహాలతో కూడుకున్న ప్రాంతమని అలాంటి స్థలంలో 33/11 కెపాసిటి గల సబ్ స్టేషన్ నిర్మించడం ఎంత వరకు సబబని అన్నారు. ఇదే స్థలంలో రెండు సార్లు ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మాజి మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారని కాలనీ ప్రజల అవసరాలకు హెల్త్ సెంటర్ నిర్మించకుండ సబ్ స్టేషన్ నిర్మించడంకాలనీ వాసులను ప్రమాదానికి గురిచేయడమేనని అన్నారు.మా రెండు కాలనీలు వర్షా కాలం వచ్చిందంటే సుమారు ఇరవై కాలనీల నీరు మా దగ్గరకు వచ్చి ఇళ్లలోకి నీరు చేరి గృహాణపకారాలు వస్తువులు మునిగిపోయి భారీగా ఆస్తి నష్టం సంభవించిన విషయం మరువక ముందే కాలనీ మద్యలో సబ్ స్టేషన్ నిర్మించడం ప్రజలను తీవ్ర అందోళనకు గురిచేస్తుందని దీనిని కలెక్టర్ తో పాటు సంబంధిత విద్యుత్ అదికారులు పునర్ ఆలోచించి నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని కోరారు.మూడు రోజులుగా కాలని వాసులు పనులను అడ్డుకున్న లెక్కచేయకుండా బోర్ వేయడం నిర్మాణాల పనులు చేయడం ఏంటని ప్రజల అవసరాల తగ్గుట్టు వ్యవహరించాల్సిన అదికారులు విరుద్దంగా నడవడం ఏంటని ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు భాద్యత తీసుకుంటారని అధికారులపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శంకర్,వెంకటేషమ్,హేమలత్,తిరుపతి, వీరేషమ్,మధు,అశోక్, సురేష్,బుచ్చయ్య,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఓల్టేజి వలనే బి.ఎల్ నగర్ సబ్ స్టేషన్ నిర్మాణం - బోడుప్పల్ ఏ.ఇ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గృహ నిర్మాణాల సంఖ్య పెరగి విద్యుత్ సమస్య ఏర్పడడం వలనే మరో సబ్ స్టేషన్ నిర్మించాలని నిర్మాణం చేస్తున్నామని అన్నారు.నగరాలలో సబ్ స్టేషన్ లు కాలనీల మద్యలోనే ఉంటాయని ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండానే నిర్మాణం చేపడుతామని తెలిపారు.హెల్త్ సెంటర్ నిర్మాణం అనుమతులను జిల్లా కలెక్టర్ రద్దు చేసి సబ్ స్టేషన్ అనుమతులు మంజూరు చేశారని ఇట్టి స్థలాన్ని ఎస్.ఈ,డీ.ఈ పరిశీలించిన అనంతరమే పనులను ప్రారంభించామని మీడియాతో తెలిపారు.

# హైదరాబాద్ కంపెనీ ఆఫర్.. 100 షేర్లుంటే రూ.8000 లాభం..



హైదరాబాద్‌కి చెందిన పవర్ సెక్టార్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ కంపెనీలో షేర్లు ఉన్న వారికి బైబ్యాక్ పాలసీ ద్వారా 20 శాతం అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత రేటుతో పోలిస్తే 100 షేర్లకు రూ.8000 ఎక్కువ లాభం రానుంది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని తాజాగా ప్రకటించింది. స్మాల్ క్యాప్ కేటగిరి పవర్ సెక్టార్ కంపెనీ నావా లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇటీవల జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు షేర్ బై బ్యాక్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు కంపెనీ వెల్లడించింది. టెండర్ ఆఫర్ ద్వారా రూ. 360 కోట్లు విలువైన సుమారు 72 లక్షల షేర్లు కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ బై బ్యాక్‌కి అర్హులైన వాటాదారులను నిర్ణయించేందుకు రికార్డు తేదీని కంపెనీ తాజాగా ప్రకటించడం జరిగింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. రూ. 360 కోట్లతో రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల 72 లక్షల ఈక్విటీ షేర్లను టెండర్ మార్గంలో వాటాదారుగా నుంచి తిరిగి కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ. 500 పెట్టి కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. అంటే ప్రస్తుతం ఉన్న కంపెనీ షేర్ ధరతో పోలిస్తే ఇది సుమారు 20 శాతం అధికంగా ఉండడం గమనార్హం. ఇక ఈ షేర్ బై బ్యాక్ అమలు కోసం కంపెనీ ఫిబ్రవరి 28, 2025ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించింది. అంటే ఆ రికార్డ్ తేదీ నాటికి షేర్లు కలిగి ఉండి బైబ్యాక్ పాలసీకి అంగీరిస్తే కంపెనీ ఒక్కో షేరుకు రూ.500 పెట్టి షేర్లను కొనుగోలు చేస్తుం ది. ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో నావా లిమిటెడ్ షేరు 1.70 శాతం నష్టపోయి రూ. 416 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 673.90 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ. 217.72 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 11 శాతం లాభాన్ని ఇవ్వగా, అలాగే గత నెల రోజుల్లో ఈ షేరు 5 శాతం నష్టపోయింది. అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 11 శాతం నష్టాలు మిగిల్చింది. అదే గత ఏడాది కాలంలో 61 శాతం లాభాన్ని ఇచ్చింది.

# 70 నిమిషాల రూల్ ఆ టోల్ ప్లాజాలకు వర్తించదు..

ఫిబ్రవరి 17వ తేదీ నుంచి కొత్త ఫాస్టాగ్ రూల్స్ అమలులోకి వచ్చాయి. వాహనదారులకు 70 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుందని, ఫాస్టాగ్ ఇనాక్టివ్‌గా ఉంటే డబుల్ ఛార్జీలు పడతాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తెలిపింది. అయితే ఈ విషయంలో వాహనదారుల్లో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ క్లారిటీ ఇచ్చింది. ఆ టోల్ ప్లాజాలకు కొత్త రూల్స్ వర్తించవని భారీ ఊరట కల్పించింది.


వాహనదారులకు ఊరట కలిగించే వార్త చెప్పింది కేంద్రం. ఫాస్టాగ్‌కి సంబంధించి ఇటీవల నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన కొత్త రూల్స్‌పై క్లారిటీ ఇచ్చింది. ఫిబ్రవరి 17, 2025 నుంచి అమలులోకి వచ్చిన 70 నిమిషాల నిబంధనలు వాహనదారుల్లో గందరగోళానికి దారి తీసిన క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక ప్రకటన చేసింది. జనవరి 28వ తేదీన ఎన్‌పీసీఐ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలకు వర్తించవని స్పష్టం చేసింది. దీంతో వాహనదారులకు భారీ ఊరట లభించడంతో పాటు గందరగోళానికి తెరదించినట్లయింది.




టోల్ ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ టైం వాహనం ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండడం, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇనాక్టివ్‌లోకి వెళ్లిన సందర్భంగా సదరు ట్రాన్సాక్షన్‌ను తిరస్కరిస్తారంటూ ఎన్‌పీసీఐ కొత్త రూల్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండి ట్రాన్సాక్షన్ తిరస్కరణకు గురైన సందర్భంలో డబుల్ టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో వాహనదారుల్లో గందరగోళం నెల కొంది. అసలు ఈ రూల్ ఏంటో చాలా మందికి అర్థం కాలేదని చెప్పవచ్చు. అయితే వాహనం టోల్ ప్లాజా దాటినప్పుడు ఫాస్టాగ్ స్టేటస్ విషయంలో ఫాస్టాగ్ జారీ చేసిన బ్యాంక్, టోల్ పేమెంట్ అందుకున్న బ్యాంకుల మధ్య ఏర్పడుతున్న వివాదాల పరిష్కారం కోసం ఎన్‌పీసీఐ ఈ కొత్త రూల్స్ తీసుకొ చ్చినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది.

అన్ని జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలు ఇప్పటికే ఐసీడీ 2.5 ప్రోటోకాల్ పాటిస్తున్నాయని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. దీని కింద ఫాస్టాగ్ కస్టమర్లు టోల్ ప్లాజాకు చేరుకునే ముందు ఎప్పుడైనా రీఛార్జ్ చేసుకునే వెసులుబాటు ఉందని, ఇక్కడ 70 నిమిషాల రూల్ వర్తించదని నొక్కి చెప్పింది. అయితే, ఈ కొత్త రూల్స్ రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలకు వర్తిస్తాయని, రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ గేట్లు ప్రస్తుతం ఐసీడీ 2.4 ప్రోటోకాల్‌ను పాటిస్తున్నట్లు తెలిపింది. అయితే, వాటిని సైతం ఐసీడీ 2.5 ప్రోటో కాల్‌కి మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపింది. అయితే టోల్ ప్లాజాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాహనదారులు తమ ఫాస్టాగ్ వాలెట్‌ను ఆటో మేటిక్‌గా రీఛార్జి చేసుకునేలా యూపీఐ సహా సేవింగ్స్ అకౌంట్, కరెంట్ అకౌంట్‌తో లింక్ చేసుకోవాలని జాతీయ రహదారుల సంస్థ సూచించింది. రాష్ట్ర రహదారులపై ప్రయాణించే వారికి 70 నిమిషాల రూల్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. ఇనాక్టివ్ ఫాస్టాగ్ ఉన్న వారు కచ్చితంగా చెక్ చేసుకుని యాక్టివ్ చేసుకోవాలి. లేదంటే డబుల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.

# ఉబర్ బుక్ చేస్తున్నారా? క్యాష్ పేమెంట్ మాత్రమే..



ఉబర్ ఆటోలు బుక్ చేస్తున్నారా? ఇకపై క్యాష్ పేమెంట్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కొత్త నిబంధనలు, షరతులు మార్చింది ఉబర్ సంస్థ. నేరుగా ఆటో డ్రైవర్‌కే క్యాష్ పేమెంట్స్ చేయాలని తెలిపింది. నగరవాసులు కచ్చితంగా ఈ వివరాలు తెలుసుకోవాలి.

హైదరాబాద్ సహా ముఖ్యనగరాల్లో ఉబర్ ఆటో సేవలు వినియోగించుకుంటున్న కస్టమర్లకు బిగ్ అలర్ట్. క్యాబ్ అగ్రిగేటర్ ఉబర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోలు బుక్ చేశాక నగదు రూపంలోనే నేరుగా ఆటో డ్రైవర్‌కే పేమెంట్లు చేయాలని పేర్కొంది. అంటే ఆటో డ్రైవర్, ప్రయాణికుడి మధ్య జరిగే ట్రాన్సాక్షన్ల విషయంలో ఉబర్ జోక్యం చేసుకోదు. ఈ మేరకు సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ విధానాన్ని అందిపుచ్చుకోవడంలో భాగంగానే ఉబర్ సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కొత్త విధానాన్ని ఫిబ్రవరి 18, 2025 నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఆటోల నుంచి ఇకపై ఎలాంటి కమీషన్ సైతం వసూలు చేయమని ఉబర్ సంస్థ తన బ్లాగ్ పోస్టులో పోర్కొంది.

ఉబర్ యాప్ ద్వారా ఇకపై మీరు ఆటో రిక్షా బుక్ చేసినప్పుడు మీకు సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లతో అనుసంధానం చేస్తుంది. బుక్ అయ్యాక పేమెంట్లు నేరుగా సదరు ఆటో డ్రైవర్‌కి నగదు రూపంలో చెల్లించాలి. లేదా డ్రైవర్ సూచించిన యూపీఐకి పేమెంట్లు చేయొచ్చు. ఉబర్ క్రెడిట్స్ సహా ఉబర్ సంబంధిత ఇతర ప్రమోషనల్ ఆఫర్లు ఈ రైడ్లకు వర్తించవని కస్టమర్లు గుర్తుంచుకోవాలి. అలాగే సదరు ట్రిప్?కి సంబంధించి ఆటో డ్రైవర్ల నుంచి ఎలాంటి కమీషన్ ఛార్జులు సైతం వసూలు చేయబోమని ఉబర్ తన బ్లోగ్ పోస్టులో తెలిపింది. క్యాన్సిలేషన్లకు సంబంధించి కూడా ఏ ఛార్జీలు విధించబోమని ఉబర్ పేర్కొంది.

రైడ్ బుకింగ్ సమయంలో ఉబర్ యాప్ కేవలం ధర మాత్రమే సూచిస్తుంది. అలాగని అదే ఫైనల్ రేటు కాదని గుర్తుంచుకోవాలి. ఆటో డ్రైవర్, ప్రయాణి కుల పరస్పర అవగాహనతో తుది మొత్తా న్ని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అంటే ఇకపై ఆటో డ్రైవర్లు పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరిస్తారని ఉబర్ తెలిపింది. తమ సంస్థ కేవలం రైడర్లకు కనెక్ట్ చేసే ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లా మాత్రమే వ్యవహరి స్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఓలా, ర్యాపిడో కమీషన్ ఆధారంగా కాకుండా ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సర్వీసులు అందించే సేవలు ప్రారంభించాయి. అంటే ట్రిప్‌కు కమీషన్ కాకుండా ప్లాట్ ఫామ్ వాడుకునేం దుకు డ్రైవర్లు కొంత చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి ట్రిప్‌కి కమీషన్ అనేది ఉండదు. ఒక్కసారి చెల్లించి ఆటో ట్రైవర్లు రైడర్లతో కనెక్ట్ కావచ్చు. ఆపైన రైడ్‌కి ఎంతైనా ధర నిర్ణయించుకోవచ్చు.


# ఈసారి ఉద్యోగులు, పెన్షనర్లకు నిరాశే..



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి డియర్‌నెల్ అలవెన్స్ డియర్‌నెస్ రిలీఫ్ సమీక్ష ప్రకటన వచ్చే నెలలోనే ఉంటుంది. అయితే, డీఏ పెంపు అనేది జనవరి, 2025 నుంచే అమలులోకి వస్తుంది. డీఏ, డీఆర్‌పై సమీక్ష అనేది ప్రతి ఏడాది రెండు సార్లు (జనవరి, జులై)లో ఉంటుంది. ఇది ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రీయల్ వర్కర్స్ ప్రకారం ఉంటుంది. సీపీఐ అనేది ద్రవ్యోల్బణాన్ని సూచిస్తుంది. దీని ప్రకారమే డీఏ ఎంత పెంచాలనేది కేంద్రం నిర్ణయిస్తుంది. ఈసారి డీఏ పెంపు చాలా తక్కువగా ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ద్రవ్యోల్బణం) గణాంకాలను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. కాబట్టి జులై- డిసెంబర్ 2024కి సంబంధించిన పూర్తి డేటా అందుబాటులో ఉంది. దీని ప్రకారమే జనవరి 2025 డీఏ సమీక్ష ఉంటుంది. అయితే, లేబర్ బ్యూరో ప్రకారం డిసెంబర్ 2024లో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం 0.8 పాయింట్లు తగ్గి 143.7గా నమోదైంది. సీపీఐ ఐడబ్ల్యూ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు 2 శాతంగా ఉండనుందని అంచనా. ఇది జనవరి 2025 నుంచి అమలు కానుంది. 7వ వేతన సంఘం ప్రకారం ఇప్పటికే డీఏ అనేది 54 శాతానికి చేరుకుంది. ఇప్పుడు మరో 2 శాతం పెంచినట్లయితే 56 శాతానికి చేరనుంది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈసారి డీఏ, డీఆర్ పెంపు 3 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ దిగివచ్చింది. దీంతో జనవరి- జూన్ 2025 కాలానికి గానూ డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతంగా పెంచవచ్చని అంచనా వేస్తున్నారు. డీఏ, డీఆర్ అనేది గడిచిన 12 నెలల సీపీఐ-ఐడబ్ల్యూ గణాంకాల సగటు ఆధారంగా నిర్ణయిస్తారు. జులై 2024 నుంచి డీఏ అనేది 53.65 శాతంగా ఉంది. సీపీఐ అనేది పెరుగుతూ తగ్గుతూ వచ్చిన క్రమంలో డీఏ, డీఆర్ పర్సంటేజ్ క్రమంగా పెరిగింది. జనవరి 2025 తుది లెక్కల ప్రకారం డీఏ అనేది 55.98 శాతం ఉంటుందని 7వ వేతన సంగం ఫార్ములా ప్రకారం అంచనా వేస్తున్నారు. కేంద్ర కేబినెట్ ఉద్యోగులకు డీఏ పెంపుపై మార్చి 2025లో నిర్ణయం తీసుకోవచ్చు. గతంలోని ప్రకటనలు చూసుకుంటే జనవరి డీఏ పెంపుపై మార్చి మొదటి వారంలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటోంది.

# ఎన్నికల్లో ఓడిపోయుంటే నా జీవితం నాశనమయ్యేది

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ కామెంట్లు చేశారు. దేశ నాయకులతో పాటు వివిధ దేశాల అధ్యక్షులను సైతం తన మాటలు, చేతలతో హడలెత్తించే ఆయన.. ఇటీవలే జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోతే తన పరిస్థితి ఎలా ఉండేదో చెప్పారు. తన జీవితం నాశనం అయ్యేదని.. కేసులు, న్యాయపరమైన చిక్కులతో తరచుగా తిరిగాల్సి వచ్చేదని అన్నారు. దాన్ని ఊహించుకోవడానికే తనకు చాలా ఇబ్బందిగా అనిపిస్తుందని వెల్లడించారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ కామెంట్ల చేశారు. తమ దేశంతో పాటు ఇతర దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులను సైతం తన మాటలు, చేతలతో భయపెట్టే ఈయన.. ఎన్నికల్లో ఓడిపోతే తన పరిస్థితో ఎలా ఉండేదో వివరించారు. గత ఎన్నికల్లో ఓడిపోయినందుకే.. గత సర్కారు తనకు చుక్కలు చూపించిందని చెప్పారు. ఇప్పుడు ఓడిపోయి ఉంటే మాత్రం తన జీవితం నాశనం అయ్యేదని.. తరచుగూ కోర్టులు, కేసులంటూ తిరగాల్సి వచ్చేదన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే రెండోసారి అధ్యక్షుడిగా అమెరికా అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచే ట్రంప్ చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమంగా తమ దేశంలోకి వలస వచ్చిన విదేశీయులను ప్రత్యేక సైనిక విమానాల ద్వారా వారి స్వస్థలాలకు పంపిస్తున్నారు. దీనిపై ఎంత వ్యతిరేకత వస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారు.



అంతేకాకుండా అనేక మందిని ఉద్యోగాల నుంచి తొలగించి.. పాలన కొనసాగిస్తున్నారు. ఓవైపు పనామా కాలువను చేజిక్కుంచుకోవాలని, గ్రీన్‌లాండ్ దీవిని కొనుగోలు చేయాలని, కెనడాను అమెరికా 51 రాష్ట్రంగా మార్చాలని ఉందంటూ వివరించారు. ఇలా ఇంత మంది కోపానికి కారణం అవుతూనే, అనేక మందిని భయభ్రాం తులకు గురి చేస్తున్న ట్రంప్ తాజాగా షాకింగ్ కామెంట్లు చేశారు. ఎవరికీ భయపడని ఆయన ఎన్నికల్లో ఓడిపోతే తన జీవితం దుర్భరంగా మారి ఉండేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తన పరిస్థితి చాలా ఘోరంగా ఉండేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత సర్కారు తనతో చాలా దారుణంగా వ్యవహరించిందని మియామీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొని ఆరోపించారు. అంతేకాకుండా న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కుంటూ జీవితం గడిపే పరిస్థితి వచ్చుండేదన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో ఓడిపోతే.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా ఆలోచించే వాడినని చెప్పారు. ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో అంతా షాక్ అవుతున్నారు. ఎంతో ధైర్యంగా ఉండే ఈయన కూడా భయపడతారా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ. మస్క్‌పై ట్రంప్ అసంతృప్తి

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ సంస్థ, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా భారత్ మార్కెట్‌లోకి ఎంట్రీ కోసం వేగంగా అడుగులు వేస్తుంది. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. టెస్లా సీఈవో మస్క్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత టెస్లా కీలక చర్యలు తీసుకుందని పలు నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుకు మస్క్ ప్రయత్నాలు ప్రారంభించడంపై అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఈవీ దిగ్గజం టెస్లా.. త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటికే భారత్‌లో నియామక ప్రక్రియ ప్రారంభించిన విషయం తెలిసిందే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనే ఎలాన్ మస్క్ ప్రణాళిక 'అన్యాయమే' అని ఆయన వ్యాఖ్యానించారు. మస్క్ పక్కన ఉండగానే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరువురూ కలిసి ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లోకి టెస్లా ఎంట్రీపై ట్రంప్ మాట్లాడారు.

"ఈ ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వినియోగించుకోడానికి ప్రయత్నిస్తోంది. భారీ సుంకాలతో మానుంచి లబ్ధి పొందాలని చూస్తుంటారు.. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టంగా మారుతోంది. ఇందుకు ఉదాహరణ భారతే..! ఇప్పుడు ఆయన (మస్క్) భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన వరకు అది మంచిదే కావొచ్చు.. కానీ, అమెరికా పరంగా ఇది చాలా అన్యాయమైన నిర్ణయమే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.




ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో గతవారం జరిగిన భేటీని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. ఇరువురి భేటీలో ఎలక్ట్రిక్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోదీతో తాను ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడం సహా వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం భారత్, అమెరికాలు కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు వెల్లడించారు. ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా చీఫ్‌తో మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆ సంస్థ భారత్‌లో నియామకాలు చేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. అయితే, విద్యుత్ వాహనాలు తయారీ ప్లాంట్ ఏర్పాటుపై టెస్లా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఓ నివేదిక ప్రకారం తొలి రెండు షోరూమ్‌ల ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక తెలిపింది.

# పని లేని వారంతా దోమలు పట్టి డబ్బులు సంపాదించొచ్చు..

ఏ పనీ చేయకుండా ఇంట్లో కూర్చునే వాళ్లను ఎగతాళి చేసేందుకు.. ఇంట్లో కూర్చుని ఈగలు కొడుతున్నావా అంటుంటారు. కానీ ఇలా చేస్తే కూడా డబ్బులు వస్తాయంటోంది ఫిలిప్పీన్ దేశం. అయితే ఈగలకు బదులుగా దోమలు. వాటిని చంపినా, బతికుండగానే పట్టుకొచ్చిన డబ్బులు ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా ఐదు దోమలు పట్టిస్తే రూ.1.50 (రూపాయిన్నర) ఇవ్వబోతున్నట్లు వివరించింది. దీంతో చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దీన్ని ఉపయోగించుకోవాలని దోమల వేట సాగిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఎలాంటి పనీ పాట లేకుండా ఇంట్లో ఉత్తిగా తిని కూర్చునే వాళ్లను తిట్టేందుకు.. ఏంట్రా ఇంట్లో కూర్చుని ఈగలు ఊపుతున్నావా అంటూ అంటుంటాం. కానీ ఇలా చేయడం కూడా ఓ పనేనని, అందుకు డబ్బులు కూడా వస్తాయని చెబుతోంది ఓ దేశం. అయితే ఇక్కడ ఈగలకు బదులుగా దోమలు పట్టాలని, అలా చేస్తే డబ్బులు కూడా చెల్లిస్తామంటోంది. చనిపోయిన లేదా బతికున్న ఐదు దోమలను పట్టిస్తే.. రూపాయిన్నర (రూ.1.50) ఇస్తామని వివరిస్తోంది. మరి ఇలాంటి బంపరాఫర్ ప్రకటించిన దేశం ఏది, ఇందులు ఇలాంటి నిర్ణయం తీసుకుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా నగరానికి సమీపంలో ఉన్న అడిషన్ హిల్స్ పట్టణ గ్రామంలో లక్షకు పైగా జనాభా నివాసం ఉంటోంది. ఈ మధ్య కాలంలో అక్కడ దోమలు ఎక్కువ అయ్యాయట. ఈక్రమంలోనే అనేక మందికి డెంగీ, ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయట. వీటన్నిటికి దోమలే కారణం కాగా.. ఇటీవలే ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అంతేకాకుండా ఫిబ్రవరి 1వ తేదీ వరకే 28 వేల 234 మంది డెంగీ బారిన పడ్డారు. దీంతో ఈ గ్రామస్థులు అంతా తెగ ఆందోళన చెందుతున్నారు.



కేసులు అంతకంతంకూ పెరగడం, మరణాలు కూడా మొదలు కావడంతో గ్రామ నాయకుడు ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తమ గ్రామంలోంచి దోమలను తరిమేసేందుకు ఓ వినూత్నమైన ప్రయోగం చేపట్టారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రజలందరికీ.. బంపరాఫర్ ఇస్తూ దోమలు పట్టి తెచ్చిన వాళ్లకు డబ్బులు ఇస్తామని ప్రకటించారు. అయితే అవి బతికి ఉన్నా, చనిపోయినా ఫర్వాలేదని.. ఐదు దోమలకు గాను ఒక ఫిలిప్పీన్ పెసో (భారత కరెన్సీలో రూపాయిన్నర అంటే రూ.1.50) ఇస్తామని చెప్పారు.

దీంతో గ్రామస్థులతో పాటు ఇతర దేశాలు సైతం షాక్ అవుతున్నాయి. ఇదెక్కడి ఆఫర్ సామీ ఇంటూ పలువురు నెటిజెన్లు కామెంట్లు కూడా చేస్తున్నారు. కానీ ఆ గ్రామస్థులు మాత్రం ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని దోమలు పట్టుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దోమలను చంపడమే లక్ష్యంగా పెట్టుకుని.. ఇంటితో పాటు ఆవరణ, మురుగు కాలువలు, రోడ్లపై తిరుగుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధిన వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈక్రమంలోనే పలువురు మా గ్రామం కూడా ఇలాంటి ఆఫరిస్తే.. వేలు సంపాదించేవాడిని నేనంటూ ఓ నెటిజెన్ చెప్పుకొచ్చాడు. దోమల బ్యాట్‌తోనే క్రికెట్ ఆడుతూ.. పాకెట్ మనీ సంపాదించుకునేవారిమంటూ మరికొంత మంది తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. మరి ఈ ఆఫర్ వింటే మీకేమనిపిస్తుందో కామెంట్ల రూపంలో చెప్పేయండి.

# ఎవరినో గెలిపించే ప్రయత్నం..

ప్రభుత్వ వ్యవస్థలో సంస్కరణల కోసం ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటుచేశారు. అమెరికాలో పన్ను చెల్లింపు దారుల సొమ్మును వివిధ దేశాల కోసం ఖర్చు పెడుతున్నారని, వాటన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ఇటీవల మస్క్ ప్రకటించారు. ఇందులో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అందజేస్తోన్న రూ.187 కోట్లతో పాటు బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి కేటాయించిన రూ.215 కోట్లు సహా పలుదేశాలకు కేటాయించిన సాయాన్ని కూడా డోజ్ రద్దు చేసింది. భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఆర్థిక సాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని మరోసారి సమర్థించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. సంచలన వాఖ్యలు చేశారు. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించారు.

మియామీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మరోసారి ఈ నిధుల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి మనం ఎందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి? బహుశా మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వం) ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. దీని గురించి భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలి.. అదే కీలక ముందడుగు అవుతుంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఈ నిధుల రద్దు అంశంపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

రెండు రోజుల కిందట కూడా ఈ నిధుల రద్దు గురించి మాట్లాడారు. "భారత్‌కు మనమెందుకు 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఇవ్వాలి. వాళ్లదగ్గరే బోల్డంత డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు వసూలు చేస్తోన్న దేశాల్లో అది ఒకటి. ఈ విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను అందుకోలేదు... నాకు భారతీయులు, ఆ దేశ ప్రధాని మోదీపై చాలా గౌరవం ఉంది. కానీ, వారి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి డబ్బులు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉంది..?" అని ట్రంప్ ప్రశ్నించారు. యూఎస్ఎఐడీ ద్వారా పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా నిధులు అందజేస్తోంది. అయితే, ఇదో నేర సంస్థ అని, రాడికల్స్ దీన్ని నడుపుతున్నారంటూ డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్‌లు ఆరోపిస్తూ ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది.

# మీడియా ముందుకు మహేష్-జక్కన్న?

మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో రూపొందుతున్న SSMB29 సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది. హైదరాబాద్ శివారులో ఉన్న అల్యూమినీయం ఫ్యాక్టరీలో అయితే గత కొన్ని నెలలుగా ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి. రీసెంట్‌గానే అక్కడే పూజా కార్యక్రమాలు కూడా కానిచ్చేశారు. మరి ఇప్పుడు షూటింగ్ కూడా స్టార్ట్ చేశారని అంటున్నారు. ఆ షూటింగ్ కంప్లీట్ కాబోతోందని టాక్. త్వరలోనే యూనిట్ విదేశాలకు చెక్కేస్తుందని సమాచారం. ఆ షెడ్యూల్‌కి ముందు రాజమౌళి అండ్ టీం మీడియా ముందుకు రాబోతున్నారు. ఆ సమయంలో SSMB29 సినిమాకు సంబంధించిన ప్రశ్నలన్నింటికీ సమాధానం లభించే అవకాశాలు ఉన్నాయి.

సూపర్ స్టార్ మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతి కానుకగా 'గుంటూరు కారం' సినిమాతో వచ్చారు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో చేస్తున్న మహేష్ బాబు మూవీపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలో పాన్ ఇండియా రేంజ్‌ను దాటేసిన రాజమౌళి ఈసారి పాన్ వరల్డ్ మూవీని రూపొందించేందుకు గాను కాస్త ఎక్కువ సమయం తీసుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు కథ, స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసిన రాజమౌళి అండ్ టీం ఇటీవలే రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించినట్టుగా సమాచారం. సినిమా షూటింగ్ లాంఛనంగా ప్రారంభం అయినా ఇప్పటి వరకు అందుకు సంబంధించిన ఫోటోలు మాత్రం బయటకు రాలేదు. SSMB29 సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయిందనే విషయాన్ని సైతం రాజమౌళి చెప్పేందుకు రాజమౌళి ఆసక్తి చూపించలేదు. ఆ మధ్య ఒక సినిమా ఈవెంట్‌లో యాంకర్ సుమ అడిగినా విషయాన్ని రాజమౌళి దాటవేశారు. సినిమాకు సంబంధించిన అన్ని విషయాలను ఒక మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించడం రాజమౌళి అలవాటుగా వస్తుంది.

ఆర్ఆర్ఆర్ సినిమా ప్రారంభం సమయంలోనూ హీరోలు ఎన్టీఆర్, రామ్ చరణ్‌తో కలిసి రాజమౌళి మీడియా ముందుకు వచ్చారు. ఆ మీడియా సమావేశంలో సినిమా గురించి ఎన్నో విషయాలను వెల్లడించారు. అదే సమయంలో స్టోరీ లైన్ పై జనాలకు ఒక ఐడియా ఇచ్చేస్తారు.

ఇప్పుడు మహేష్ బాబుతో రూపొందిస్తున్న సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్‌కి రాజమౌళి సిద్ధం అవుతున్నారని సమాచారం అందుతోంది. హైదరాబాద్ అల్యూమీనియం ఫ్యాక్టరీలో జరుగుతున్న మొదటి షెడ్యూల్ ముగింపు దశకు చేరుకుందని టాక్. మహేష్ బాబు, ప్రియాంక చోప్రాతో పాటు ముఖ్య నటీ నటులపై గత



కొన్ని రోజులుగా షూటింగ్ జరుగుతోంది. మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుని రెండో షెడ్యూల్ కోసం ఆఫ్రికా కి వెళ్లేందుకు రాజమౌళి అండ్ టీం రెడీ అవుతున్నారని అంటున్నారు. ఆఫ్రికా వెళ్లడానికి ముందు రాజమౌళి మీడియా ముందుకు రావాలని భావిస్తున్నట్లు



సమాచారం. మహేష్ బాబు, ప్రియాంక చోప్రాతో కలిసి రాజమౌళి మీడియా ముందుకు వస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఆఫ్రికా షెడ్యూల్‌ను చాలా ఎక్కువ రోజులు రాజమౌళి ప్లాన్ చేశారని తెలుస్తోంది. ఆఫ్రికా షెడ్యూల్ కంటే ముందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం ద్వారా సినిమాకు సంబంధించిన బజ్ క్రియేట్ చేయడంతో పాటు, లేనిపోని పుకార్లకు తెర దించినట్లు అవుతుందని రాజమౌళి భావిస్తున్నారట. త్వరలోనే %యూవీదీ%29 సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్ అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు లుక్‌తో పాటు ఇతర విషయాల గురించి రాజమౌళి ఏం చెబుతారా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు, ప్రియాంక చోప్రా కాకుండా మరో హీరోయిన్ ఈ సినిమాలో ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై కూడా రాజమౌళి స్పందిస్తారో చూడాలి.

# మజాకా ఫోక్ సాంగ్‌పై రియాక్షన్ ఇదే

అసలు ముందుపడి చేయాలని అనుకుంటున్న మనకే.. ఓ క్లారిటీ లేదు.. మనమే ఓ మాట మీద లేం.. మనమంతా కలిసి మిగతా వాళ్లని నడిపించడం అంటే కాస్త కష్టమే.. మనలో మనకే సఖ్యత కుదరడం లేదు.. ముందు మనం ఒకటి డిసైడ్ అవ్వాలి.. ముందు మీ నుంచి, మా నుంచి కొంత మంది కలిసి సందేశ్ దగ్గరకు వెళ్లి మాట్లాడాలి.. ఇక సందేశ్ నిర్ణయం మీదే మన ఈవెంట్‌ను ప్లాన్ చేద్దాం.. ఆ తరువాతే మనం ఎక్కువగా చర్చించుకుందాం..

యూట్యూబ్‌లో హిట్ అయిన ఫోక్ సాంగ్స్‌ను సినిమాల్లో వాడుతుంటారు. డీజే సాంగ్స్‌ని రీమేక్ చేసి సినిమాల్లో పెట్టుకుంటూ ఉంటారు. అయితే ఒరిజినల్ పాటలతో పోల్చితే సినిమాల్లో పెట్టుకున్న పాటల్లో ఆ ఫీల్ కనిపించదు. ఇప్పుడు సొమ్మసిల్లిపోతున్నవే అనే పాట విషయంలోనూ అదే జరిగింది. రాము రాథోడ్ పాడిన ఒరిజినల్ పాటకు వందల మిలియన్లు వచ్చాయి. ఆ వాయిస్, ఆ కంపోజిషన్ ఇలా ప్రతీ ఒక్క యాంగిల్‌లో పాట అదిరిపోయింది. మరీ ముఖ్యాంగా ఆ ఫోక్ సాంగ్‌కు రాము రాథోడ్ గాత్రం చక్కగా సరిపోయింది.



అదే పాటను ఇప్పుడు సందీప్ కిషన్ మజాకా సినిమాకు వాడుకున్నారు. కొన్ని లిరిక్స్ కూడా చేంజ్ చేశారు. రాము రాథోడ్ రాసిన ఈ పాటకు ప్రసన్న కొన్ని లిరిక్స్ యాడ్ చేసుకున్నాడు. సింగర్ రేవంత్ చేత ఈ పాటను పాడించుకున్నారు. అయితే ఈ పాటకు ఆ గాత్రానికి ఏ మాత్రం సెట్ అవ్వలేదు అని జనాలు కామెంట్లు చేస్తున్నారు. రేవంత్ వాయిస్ ఈ పాటకు న్యాయం చేయలేదంటూ యూట్యూబ్‌లో కామెంట్లు వినిపిస్తున్నాయి.

రాము రాథోడ్ వాయిస్ బాగుంది.. ఆ పాటకు అదే సెట్ అయింది.. ఈ పాటను ఇలా చేసి చెడగొట్టారు అంటూ తిట్టి పోస్తున్నారు. అందరూ సింగర్ రేవంత్ వాయిస్ మీద కంప్లైంట్స్ చేస్తున్నారు. రాము రాథోడ్ పాడిన ఒరిజినల్ వర్షెనే బాగుందని ప్రశంసిస్తున్నారు. సింగర్ రేవంత్ వాయిస్ సెట్ కాలేదు.. రాము రాథోడ్ వాయిసే బాగుందని అని యూట్యూబ్‌లో ఈ పాట కింద మొత్తం ఒకే కామెంట్ కనిపిస్తోంది. ఇలా మంచి ఫీల్ ఉండే పాటల్ని చెడగొట్టకండి అంటూ నెటిజన్లు సలహాలు ఇస్తున్నారు. మరి చిత్రయూనిట్ ఇలా సింగర్‌ను ఎందుకు మార్చారో అర్థం కావడం లేదు. ఈ మజాకా చిత్రం ఫిబ్రవరి 26న రాబోతోన్న సంగతి తెలిసిందే.

# ఆగస్ట్ 1న మిరాయ్

తేజా సజ్జా మిరాయ్ రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే మిరాయ్ మీద అంచనాలు పెరిగాయి. అయితే ఏప్రిల్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని ఎప్పుడో ప్రకటించా రు. కానీ ఏప్రిల్‌లో కన్నప్ప, రాజా సాబ్ వంటివి వస్తున్నాయి కదా అని అంతా అనుకున్నారు. అయితే మిరాయ్ టీం ఇప్పుడు ఓ కొత్త డేట్‌ను ప్రకటించింది. ఆగస్ట్ 1న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నారట.

హను మాన్ సినిమా తరువాత తేజ సజ్జా మార్కెట్ పెరిగిందన్న సంగతి తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్బులో జాయిన్ అయిపోయాడు. అయితే తేజ సజ్జా మాత్రం మళ్లీ ఇంత వరకు ఆడియెన్స్ ముందుకు రాలేకపో యాడు. హను మాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల



ముందుకు తీసుకు రాలేకపోతోన్నాడు. ఇప్పుడు గత ఏడాది తేజ సజ్జా మిరాయ్ అనే ప్రాజెక్టుని ప్రకటించాడు. ఈ ఏప్రిల్‌లో రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. కానీ ఆ మూవీని ఇప్పుడు వాయిదా వేశారు. ఆగస్ట్ 1న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు.

మిరాయ్.. సూపర్ యోధ అనే క్యాప్షన్‌తో రాబోతోంది. ఈ చిత్రంలో మంచు మనోజ్ యాంటీగా కనిపించబోతోన్నాడు. మనోజ్, తేజ సజ్జా మధ్య వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌లు అదిరిపోతాయట. ఇక తేజ సజ్జా మళ్లీ ఓ సూపర్ హీరో పాత్రలో కనిపించి మెప్పించేందుకు రెడీ అవుతున్నాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. ఇక త్వరలోనే షూట్ ఫినిష్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో బిజీగా కానున్నారు.

సినిమాటోగ్రఫర్ కార్తిక్ ఘట్టమనేని దర్శకుడిగా తన సత్తాను చాటుకున్న సంగతి తెలిసిందే. ఈగల్ మూవీతో మంచి మేకర్‌గా మార్కులు సంపాదించుకున్నాడు. ఇప్పుడు ఈ మిరాయ్ కథతో మరోసారి మెప్పించేందుకు వస్తున్నాడు. ఈ మూవీలో తేజ సజ్జాకి హీరోయిన్‌గా రితికా నాయక్ నటించింది. ఇక ఈ కొత్త పోస్టర్, ఈ రిలీజ్ డేట్ ఇప్పుడు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది.

హనుమాన్‌తో వచ్చిన క్రేజ్‌ను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు తేజ సజ్జా. క్రేజ్ వచ్చింది కదా అని ఇష్టమొచ్చిన సినిమాలు, వచ్చిన ప్రతీ కథకు ఓకే చెప్పడం లేదనిపిస్తోంది. ఆచితూచి ప్రాజెక్టుల్ని ఎంచుకుంటున్నాడు. ఇక ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మళ్లీ తేజ సజ్జా ఎక్కడైనా కనిపిస్తాడా? లేదా? అన్నది కూడా చూడాలి. జై హనుమాన్ మూవీలో అయితే హన్మంతు పాత్ర ఉండదని సమాచారం.

# శివ శక్తిగా తమన్నా



తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టిక్ థ్రిల్లర్ 'ఓదెల 2'. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి. మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాశీ మహా కుంభమేళా వేదికగా లేటెస్టుగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేసారు.

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటిస్తోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల 2'. ఇది 2022లో వచ్చిన 'ఓదెల రైల్వే స్టేషన్' సినిమాకి సీక్వెల్. ఫస్ట్ పార్ట్ లో లీడ్ రోల్స్ ప్లే చేసిన హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలోనూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన తమన్నా ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాగ సాధు పాత్రలో ఆమె స్టన్నింగ్ లుక్ లో కనిపించింది. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో, మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసారు. తాజాగా మూవీ టీజర్ ను రిలీజ్ చేసారు.

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో 'ఓదెల 2' టీజర్ ను మేకర్స్ లాంచ్ చేసారు. దాదాపు రెండు నిమిషాల నిడివితో ఉన్న ఈ వీడియో మనల్ని 'ఓదెల 2' ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. 'ఓదెల రైల్వే స్టేషన్' స్టోరీ ఎక్కడ ముగిసిందో, అక్కడి నుంచే రెండో భాగం స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది. వశిష్ట ఎన్ సింహా దెయ్యంగా తిరిగొచ్చిన తర్వాత, దైవ శక్తికి దుష్టశక్తుల మధ్య జరిగే యుద్ధాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నట్లు హింట్ ఇచ్చారు.

పంచ భూతాలైన భూమి, అగ్ని, నీరు, గాలి, ఆకాశం తన రూపానికి దాసోహమనే అని చెప్పడాన్ని బట్టి చూస్తుంటే.. ఈసారి దుష్టశక్తి మరింత శక్తివంతంగా తిరిగొచ్చినట్లుగా తెలుస్తోంది. నాగ సాధువుగా ఇంటెన్స్ క్యారక్టర్ లో తమన్నా భాటియా తన స్క్రీన్ ప్రెజెన్స్ తో సర్ప్రైజ్ చేసింది. ఇంతకముందెన్నడూ చూడని పవర్ ఫుల్ పాత్రలో మెస్మరైజ్ చేసింది. యాక్షన్ సీన్స్ లోనూ అదరగొట్టింది. దీని కోసం ఆమె ట్రైనింగ్ తీసుకుంది.వశిష్ట ఎన్ సింహ దుష్ట శక్తి పాత్రను పోషించగా.. హెబ్బా, పటేల్, శ్రీకాంత్ అయ్యంగార్, మురళీ శర్మ పాత్రలను కూడా పరిచయం చేసారు.

సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ 'ఓదెల 2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని మించి ఉండేలా భారీ బడ్జెట్ తో, హై టెక్నికల్ వాల్యూస్ తో ఈ సినిమా తీసినట్లు టీజర్ తోనే క్లారిటీ ఇచ్చారు. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ అద్భుతమైన విజువల్స్, అజనీష్ లోక్‌నాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. కుంభమేళా బ్యాక్ డ్రాప్ కు తగ్గట్టుగా బ్యాగ్రౌండ్ లో వినిపించే మ్యూజిక్ నెక్స్ట్ లెవల్ లో ఉంది. వీఎఫ్ఎక్స్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు అర్థమవుతోంది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ నిర్మాణ విలువలు కూడా బాగున్నా యి. ఓవరాల్‌గా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన 'ఓదెల 2' టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ మిస్టిక్ థ్రిల్లర్‌ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో గ్రాండ్ గా థియేటర్లలో రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# ఆమని 'నారి'కి దిల్ రాజు సపోర్ట్



మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తుంటుంది. తాజాగా ఆమని, ప్రగతి, మౌనిక రెడ్డి వంటి వారు ప్రధాన పాత్రలను పోషించారు. నారి ది ఉమెన్ ట్రైలర్‌ను తాజాగా దిల్ రాజు రిలీజ్ చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. మార్చి 7న మహిళా దినోత్సవం సందర్భంగా నారిని రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

ప్రస్తుతం బాలికలు, అమ్మాయిలు, స్త్రీల మీద జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎన్ని కఠినమైన శిక్షలు చట్టాలు విధిస్తున్నా మార్పులు రావడం లేదు. అలాంటి కీచకులకు సరైన పాఠం చెప్పేలా, ఈ అఘాయిత్యాలు జరగకుండా పరిష్కారం చూపించేలా నారి చిత్రాన్ని తీసినట్టుగా అనిపిస్తోంది. ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన చిత్రం నారి. మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే పాయింట్‌తో సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. శ్రీమతి శశి వంటిపల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. నారి సినిమాను మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలోనే నారి ట్రైలర్‌ను దిల్ రాజు చేతులు మీదుగా రిలీజ్ చేయించారు.

ఆలోచనలు రేకెత్తించేలా, సందేశాన్నిచ్చేలా 'నారి' ట్రైలర్ మహిళల గురించి ఒక మంచి కథతో నారి తెరకెక్కించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోందని దిల్ రాజు అన్నాడు. నారి ట్రైలర్ చాలా బాగుందని మెచ్చుకున్నాడు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరమని దిల్ రాజు అన్నాడు. ఆమని గారు మావిచిగురు, శుభలగ్నంలాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారని అన్నాడు. అలాగే తమ సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం చిత్రాల్లో నటించారని గుర్తు చేసుకున్నాడు. నారి సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు.

నారి సినిమా ట్రైలర్‌ను దిల్ రాజు రిలీజ్ చేయడం ఆనందంగా ఉందని ఆమని అన్నారు. వారి బ్యానర్లో తాను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ లాంటి చిత్రాల్ని చేశానని గుర్తు చేసుకున్నారు. మహిళల గొప్పదనం చెప్పేలా తమ దర్శకుడు సూర్య వంటిపల్లి నారి చిత్రాన్ని రూపొందించారని తెలిపింది. ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్ అని ఆమని చెప్పింది. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిదని చెప్పుకొచ్చింది. ఈ చిత్రం మహిళా దినోత్సవం సందర్భంగా రిలీజ్ కాబోతోందని ఆమని తెలిపింది.

# ఎవడే సుబ్రహ్మణ్యం రీ రిలీజ్..

టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెల్సిందే. మొన్న వాలంటైన్స్ డే సందర్భంగా మూడు సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. మార్చి 7న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమా రీ రిలీజ్ కాబోతున్న విషయం తెల్సిందే. తాజాగా 'ఎవడే సుబ్రమణ్యం' సినిమా రీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. సినిమా విడుదలై 10 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో మార్చ్ 21న 'ఎవడే సుబ్రమణ్యం' సినిమాను రీ రిలీజ్ చేయబోతు న్నారు. నాని, విజయ్ దేవరకొండ నటించగా కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు.

తెలుగు సినిమా పరిశ్రమలో గత ఏడాది పదుల కొద్ది సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. కొన్ని సినిమాలు సంచలన వసూళ్లు నమోదు చేసి రికార్డ్‌లు సృష్టించిన విషయం తెల్సిందే. అదే ట్రెండ్ ఈ ఏడాది కొనసాగనుంది. ఇప్పటికే వాలంటైన్స్ డే సందర్భంగా ఆరంజ్, సూర్య సన్నాఫ్ కృష్ణన్, కృష్ణ అండ్ హిజ్ లీలా సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. వాటికి యూత్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. డీసెంట్ వసూళ్లు రాబట్టాయి. వచ్చే నెలలో మహేష్ బాబు, వెంకటేష్ కలిసి నటించిన 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నారు. మార్చ్ 7న తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక స్క్రీన్స్‌లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

ఇదే సమయంలో మరో రీ రిలీజ్ ప్రకటన వచ్చింది. నాని హీరోగా విజయ్ దేవరకొండ ముఖ్య పాత్రలో నటించిన 'ఎవడే సుబ్రమణ్యం' సినిమా విడుదల అయ్యి 10 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో మార్చ్ 21న రీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ అధికారి కంగా ప్రకటించింది. గత ఏడాది కల్కి 2898 ఏడీ సినిమా ను రూపొందించి దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లను సొంతం చేసుకున్న దర్శకుడు నాగ్ అశ్విన్ మొదటి సినిమా



ఎవడే సుబ్రమణ్యం అనే విషయం తెల్సిందే. కమర్షియల్‌గా ఆ సమ యంలో సినిమా పెద్ద నెంబర్స్ నమోదు చేయకున్నా విమర్శకుల ప్రశంసలు దక్కించు కుంది. ఆ సినిమా కారణంగానే విజయ్ దేవరకొండకి మంచి ఆఫర్లు లభించాయి. నాని, విజయ్ దేవరకొండతో పాటు సినిమాలో మాళవిక నాయర్ నటించి మెప్పించింది. ఈ ముగ్గురి నటనతో ఎవడే సుబ్రమణ్యం సినిమా స్థాయిని ఎక్కడికో తీసుకు వెళ్లారు. ఈ సినిమాలోని కీలక సన్నివేశాలు ఎవరెస్టు పర్వతంపై చిత్రీకరించారు. ఎవరెస్టు శిఖరంపై చిత్రీకరణ జరుపుకున్న తొలి తెలుగు చిత్రంగా ఈ సినిమా చరిత్రకె క్కింది. దూద్ కాశిని సైతం అద్భుతంగా చూపించారు. యూత్ ఆడియన్స్ ఎక్కువగా దూద్ కాశి గురించి మాట్లాడుకునేలా చేశారు. విభిన్నమైన సినిమాగా ఎవడే సుబ్రమణ్యం సినిమా నిలిచింది. నాగ్ అశ్విన్ వంటి దర్శకుడిని ఆ సినిమా ఇచ్చింది. అప్పుడే ఆ సినిమా వచ్చి పదేళ్లు కావస్తుంది. దశాబ్ద కాలం పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో రీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు.

ఆ సినిమా వచ్చినప్పుడు విజయ్ ఎవరో తెలీదు.. అంతగా ఫ్యాన్ బేస్ లేదు. కానీ ఇప్పుడు విజయ్ ఓ బ్రాండ్ అయ్యాడు. నాని కంటే విజయ్ సీన్లకు ఫ్యాన్స్ ఎక్కువ సందడి చేస్తారేమో. దీంతో మళ్లీ నాని, విజయ్ ఫ్యాన్ వార్ స్టార్ట్ అవుద్దేమో అని అంతా అనుకుంటున్నారు.

# టీవీ ప్రీమియర్ డేట్ వచ్చేసింది!




సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్ల లో విడుదలైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. వరల్డ్ వైడ్ గా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఈ సినిమా డిజిటల్ స్క్రీన్ మీదకి ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా, ముందుగా బుల్లి తెర మీదకి తీసుకొస్తున్నారు. తాజాగా టెలివిజన్ ప్రీమియర్ డేట్ ను ప్రకటించారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా డిజిటల్ అండ్ శాటిలైట్ హక్కుల ను జీ గ్రూప్ సొంతం చేసుకుంది. జీ తెలుగు ఛానల్ లో మార్చి 1న సాయంత్రం 6 గంట లకుగా ఈ మూవీని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా టెలికాస్ట్ చేయబోతున్నట్లు అఫీషియల్ గా అనౌన్స్ చేసారు. ఓటీటీల హవా పెరిగిపోయిన తర్వాత, థియేటర్లలో రిలీజైన సినిమాలు వెంటనే డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్‌లోకి వచ్చేస్తున్నాయి. ఈ రోజుల్లో ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ సినిమా అయినా ఐదు నుంచి ఎనిమిది వారాల్లో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. వెంకీమామ సినిమా కూడా ఇలానే ఓటీటీలో వస్తుందని ఫ్యాన్స్ భావించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా టీవీలో ప్రసారం చేస్తున్నారు. ఓటీటీలు వచ్చిన తర్వాత శాటిలైట్ రైట్స్ బాగా పడిపోయాయి. ఏ సినిమాకి కూడా ఆశించిన టీఆర్పీ రేటింగ్ రావడం లేదు. స్టార్ హీరోల చిత్రాలకు సైతం తక్కువ టీఆర్పీ నమోదవుతోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.